# తరంగాలు

**రిపోర్టర్లు కావలెను**

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

**94949 23460**



ఎడిటర్ : రవ్వం నారరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

మంగళవారం

26 ఆగస్టు 2025

సంపుటి : 7

సంచిక : 3

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna


## ఆక్స్‌ఫర్డ్ స్థాయిలో

# ఉస్మానియా అభివృద్ధి



### తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా

- తెలంగాణ, ఉస్మానియా రెండు అవిభక్త కవలలు
- మహామహులంతా ఇక్కడి నుంచి ఉద్భవించిన వారే
- ఓయూకు పూర్వ వైభం తీసుకొచ్చేలా ప్రతిపాదనలు
- నిధులు ఇచ్చి అభివృద్ధి చేసేందుకు వెనకాడం
- నిరిసించే వారికి సమాధానం చెప్పేందుకు సిద్ధం
- యూనివర్సిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజనీర్స్ కమిటీ
- ఓయూలో వసతి గృహాలను ప్రారంభించిన సీఎం రేవంత్

హైదరాబాద్,- తరంగాలు

తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా యూనివర్సిటీ అని, తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలల్లాంటివని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. చదువుతోపాటు పోరాటాన్ని నేర్పించే గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అన్నారు.. రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు.. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది కూడా ఉస్మానియా యూనివర్సిటీ అన్నారు. ఉస్మానియా వర్సిటీలో రూ.90 కోట్లతో నిర్మించిన భవనాలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. దుందుభి, బీమా వసతి భవనాలను ప్రారంభించిన

-మిగతా 2 లో





# ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గేది లేదు

- అమెరికాసుంకాలపై మోడీ పరోక్ష వ్యాఖ్య
- గుజరాత్ పర్యటనలో పలు అభివృద్ధి పనులకుశ్రీకారం

అహ్మదాబాద్, -తరంగాలు

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సుంకాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మరోసారి పరోక్షంగా స్పందించారు. 'ఎంత ఒత్తిడి వచ్చినా.. రైతులకు హాని జరగనివ్వం' అని చెప్పారు. సోమవారం అహ్మదాబాద్ లో రూ.5,400 కోట్ల విలువైన పలు ప్రాజెక్టుల పనులను ప్రధాని మోడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. అమెరికా సుంకాలపై కీలక వ్యాఖ్యలు

-మిగతా 2 లో



# రేఖాగుప్తాకు జడ్ ప్లస్ ఉపసంహరణ

- ఢిల్లీ పోలీసులకే బాధ్యతలు అప్పగింత


న్యూఢిల్లీ, -

ఢిల్లీ ముఖ్యమంత్రికి కల్పించిన జెడ్ కేటగిరీ సీఆర్‌పీఎఫ్ సెక్యూరిటీని కేంద్రం ఉపసంహరించుకున్నట్టు అధికారిక వర్గాలు తెలిపాయి. ఇకపై ఢిల్లీ పోలీసులు ముఖ్యమంత్రికి భద్రత కల్పించనున్నారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన అధికారిక కార్యక్రమంలో ఓ వ్యక్తి సీఎం రేఖా గుప్తాపై దాడి చేసిన నేపథ్యంలో కేంద్రం సీఎంకు జెడ్ క్యాటగిరీ భద్రత కల్పించింది. ముఖ్యమంత్రికీ భద్రత కల్పించాలని కేంద్ర హోమ్ శాఖ సీఆర్‌పీఎఫ్‌ను ఆదేశించింది. ఈ భద్రతను మరింత కాలం పొడిగించొచ్చన్న వార్తలు వెలువడ్డాయి. అయితే, కేంద్రం ఢిల్లీ సీఎం జెడ్ కేటగిరీ భద్రతా

-మిగతా 2 లో

# జైలు నుంచే పాలన చేస్తామంటే ఎలా

- ఎవ్వరైనా జైలుకెళితే పదవి ఊడాల్సిందే
- కేంద్రహోంమంత్రి అమిత్ షా




న్యూఢిల్లీ, -తరంగాలు

ముఖ్యమంత్రి అయినా.. ప్రధానమంత్రి అయినా జైలు నుంచే పరిపాలన చేయడం ఎలా కుదురుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రశ్నించారు. మన ప్రజాస్వామ్యానికి అది మర్యాదపూర్వకంగా ఉంటుందా? అంటూ విపక్షాలపై మండిపడ్డారు. ఓ ప్రముఖ జాతీయ మీడియా సంస్థ అమిత్ షా ప్రత్యేక ఇంటర్వ్యూ

-మిగతా 2 లో

# భారత్‌పై కావాలనే ట్రంప్ సెకండరీ టారిఫ్స్

- 'రష్యాపై ఒత్తిడి పెంచేందుకు భారత్‌పై అధిక టారిఫ్‌లు
- ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్



న్యూఢిల్లీ, -

రష్యా చమురు కొనుగోలును కారణంగా చూపి భారత్ (పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అదనపు టారిఫ్‌లు విధించిన విషయం తెలిసిందే. అమెరికా తీరుపై అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో భారత్‌పై యూఎస్ విధించిన టారిఫ్‌లపై ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తాజాగా స్పందించారు.

-మిగతా 2 లో

# రాముడిని ఎగతాళి చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది

- కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు



కరీంనగర్,

కాంగ్రెస్ పార్టీ ఎప్పటినుంచో శ్రీరాముడి పేరును ఎగతాళి చేస్తూ వస్తోందని, రాముడి పట్ల వారికి గౌరవం లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర విమర్శలు చేశారు. సోమవారం బండి సంజయ్ మాట్లాడుతూ - రామ సేతు కేసులో సుప్రీం కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన పార్టీ కాంగ్రెస్‌నే. దశాబ్దాల పాటు- రామ మందిర తలుపులు మూసి వేసింది కూడా కాంగ్రెస్‌నే అన్నారు. రాహుల్ గాంధీ ఒకప్పుడు 'రామ్ మందిర ఉద్యమం ఓడిపోయింది' అని వ్యాఖ్యానించలేదా? హిందువులను 'హింసాత్మకులు' అని అన్నది కాంగ్రెస్‌నే అని గుర్తుచేశారు. రామ్ మందిర ప్రాణ ప్రతిష్ఠకి కూడా హాజరుకావడానికి నిరాకరించింది అదే పార్టీ అని ఆరోపించారు. ఇక ఇప్పుడు రాముని పేరు ప్రస్తావిస్తున్న బీజేపీని కాంగ్రెస్ ఎగతాళి చేస్తోందని, ఇది వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని బండి సంజయ్ పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు

-మిగతా 2 లో

# ఢిల్లీ చేరుకున్న సీఎం రేవంత్, మంత్రులు

- బీసీ బిల్లుపై న్యాయ కోవిదులతో చర్చ
- రాహుల్ ర్యాలీలో పాల్గొనేందుకు నేడు బీహార్‌కు



న్యూఢిల్లీ, -తరంగాలు

ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి,డిప్యూటి సిఎం మల్లు భట్టి క్రమార్క, పలువురు మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి, పొంగులేటి తదితరులు ఢిల్లీ చేరుకున్నారు. బిసి బిల్లుపై న్యాయ కోవిదులతో చర్చించనున్నారు. అలాగే సీనియర్ లాయర్, ఎంపి అభిషేక్ సింఘ్వీ, జస్టిస్ సుదర్శన్ రెడ్డిలతో చర్చిస్తారు. అలాగే మంగళవారం

-మిగతా 2 లో

# ఉద్యోగాల పేరుతో కాంగ్రెస్ మోసం

- నిలదీస్తారనే భయంతో విద్యార్థుల అరెస్ట్
- సీఎం ఓయూ పర్యటనపై హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్,

సీఎం రేవంత్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ- పర్యటన నేపథ్యంలో విద్యార్థులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సమాజంపై నిషేధాజ్ఞలు



-మిగతా 2 లో

## మోసం చేయడంలో

# ఇద్దరు ఇద్దరే

### ఉద్యోగాల పేరుతో టోపీ పెట్టిన మోడీ,రేవంత్

- హామీలు నెరవేర్చకుండా మభ్యపెడుతున్న సీఎం
- తెలంగాణ భవన్‌లో కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్,-తరంగాలు

దేశంలో ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ప్రధాని మోదీ, తెలంగాణలో రెండు లక్షల ఉద్యోగాలని సీఎం రేవంత్‌రెడ్డి నిరుద్యోగులను మోసం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ధ్వజమెత్తారు. పేదల ఖాతాల్లో రూ.15లక్షలు వేస్తామని మోదీ.. రైతు భరోసా కింద రూ.15 వేలు ఇస్తామని రేవంత్ చెప్పి మాట తప్పారని విమర్శించారు. ఇద్దరూ కలిసి ఒక్క హామీని కూడా ఎందుకు అమలు చేయలేదని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణ భవన్‌లో ఆర్మూర్ నేలను ఉద్దేశించి కెటిఆర్ మాట్లాడారు.బడే భాయ్, చోటే భాయ్ ఇద్దరూ కలిసి పనిచేస్తున్నారని , ఆయన సంచలన వ్యాఖ్యలు

-మిగతా 2 లో






# బీఆర్ఎస్ అదృశ్యం ఖాయం

- రాజకీయ ముఖచిత్రంలో ఇక మాయం
- పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ వ్యాఖ్యలు

కరీంనగర్, -తరంగాలు

రాజకీయ ముఖచిత్రంలో బీఆర్ఎస్ అనే పార్టీ ఉండదని టీ- పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కరీంనగర్ కార్యకర్తల మీటింగ్ లో మాట్లాడిన ఆయన.. పది మంది ఎమ్మెల్యే సంగతి తర్వాత ముందు మీ కుటుంబ ఆస్తుల పంచాయితీ తేల్చుకోవాలని కేటీఆర్ పై సెటైర్ వేశారు. లక్షా 20 వేల కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందన్నారు. జస్టిస్ ఘోష్ కమిషన్ వాళ్లను దోషులుగా తేలిస్తే సుప్రీం కోర్టును ఆశ్రయించారు కానీ ప్రజా క్షేత్రంలో బీఆర్ఎస్ కు శిక్ష తప్పదని హెచ్చరించారు. గత పదేళ్లలో తెలంగాణలో శాంపిల్ సర్కార్ నడిపించారని ఫైర్ అయ్యారు. సమావేశంలో మాట్లాడిన

-మిగతా 2 లో

## ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గేది లేదు

(మొదటి తరువాయి)

చేశారు. ఎంత ఒత్తిడి వచ్చినా.. తమ ప్రభుత్వం తట్టు-కునే బలాన్ని పెంచుకుంటూనే ఉంటు-ందని అన్నారు. చిన్న పారిశ్రామికవేత్తలు, రైతులు, పశుపోషకులకు ఎటు-వంటి హాని జరగనివ్వదని అన్నారు. నేడు ప్రపంచంలో, ప్రతి ఒక్కరూ ఆర్థిక ప్రయోజనాల ఆధారంగా రాజకీయాలు చేయడంలో బిజీగా ఉన్నారు. ఈ అహ్మదాబాద్ గడ్డ మీద నుంచి చెబుతున్నా.. చిన్న పారిశ్రామికవేత్తలు, రైతులు, పశుపోషకులు.. అందరికీ, నేను మీకు పదే పదే హామీ ఇస్తున్నా. మీ ప్రయోజనాలు మోడీకి అత్యంత ముఖ్యమైనవి. ఎంత ఒత్తిడి వచ్చినా, తట్టు-కునే శక్తిని మనం పెంచుకుంటూనే ఉంటాం అని చెప్పారు. కాగా, రష్యా నుంచి చమురు కొనుగోలు నిలిపివేయాలంటూ డోనాల్డ్ ట్రంప్.. భారత్ పై భారీ సుంకాలు విధించాడు. రెండు సార్లు 25 శాతం చొప్పున మొత్తం 50 శాతం అదనపు సుంకాలను విధించాడు. తాము చెప్పినట్లు- వినకపోతే.. భారత్ మరిన్ని సుంకాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని ట్రంప్ వార్నింగ్ ఇచ్చిన సంగతి తెలిసిందే.

## జైలు నుంచే పాలన చేస్తామంటే ఎలా

(మొదటి తరువాయి)

ఇచ్చారు. ఈసందర్భంగా 130వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా పలు అంశాలపై ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 2013 నాటి ఉదంతాన్ని ప్రస్తావిస్తూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీపై ధ్వజమెత్తారు. రాజ్యాంగ సవరణ బిల్లులో నైతికత లేదని విపక్షాలు అంటున్నాయి. నాడు లాలూ యాదవ్‌ను కాపాడేందుకు అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ పత్రాలను రాహుల్ గాంధీ చింపేశారు. ఆ రోజే ఆయన నైతికతతో వ్యవహరిస్తే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదు. ఈ రాజ్యాంగ సవరణపై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తోంది. వరుస వైఫల్యాలతో ఆ పార్టీ ఆలోచనావిధానం మందగించి ఉంటుందని కేంద్రమంత్రి ఎద్దేవా చేశారు. విపక్షాలు ఇప్పటికీ కూడా జైలుకు వెళ్తే సులభంగా ప్రభుత్వాలు ఏర్పాటు చేయగలమని అనుకుంటున్నారు. వారు జైలునే సీఎం, పీఎం అధికారిక నివాసాలుగా మార్చేస్తారు. అప్పుడు డీజీపీ, చీఫ్ సెక్రటరీ, కేబినెట్ సెక్రటరీ వంటి ఉన్నతాధికారులు జైలు నుంచే ఆదేశాలు తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఇలాంటి సిద్ధాంతాలను నేను, మా పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. జైలు నుంచే ప్రభుత్వాలను నడిపే పరిస్థితి మన దేశంలో రాకూడదని అమిత్ షా అన్నారు.ప్రధాని గానీ, ముఖ్యమంత్రి గానీ లేదా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉన్న ఏ నేత అయినా సరే.. ఏదైనా కేసులో అరెస్టయితే 30 రోజుల్లో బెయిల్ పొందాలి. లేదంటే తమతమ పదవులకు రాజీనామా చేయాలి. అలా చేయకపోతే.. చట్టమే వారిని తప్పించేలా 130వ రాజ్యాంగ సవరణను తీసుకొస్తున్నాం. చట్టమేదైనా ప్రభుత్వం, ప్రతిపక్షానికి ఒకేలా అమలవుతుంది. ఈ నిబంధన ప్రధాని పదవికి కూడా వర్తించేలా స్వయంగా నరేంద్రమోదీనే దీన్ని సవరణలో చేర్చారు. రాజ్యాంగ సవరణను తీసుకొస్తే దానిపై అభ్యంతరాలు లేవనెత్తే హక్కు అందరికీ ఉంటుంది.

## భారత్‌పై కావాలనే ట్రంప్ సెకండరీ టారిఫ్స్

(మొదటి తరువాయి)

ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. రష్యాను అడ్డుకునేందుకే అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. భారత్‌పై అధిక టారిఫ్‌లు విధించినట్లు చెప్పుకొచ్చారు.ఎన్‌బీసీ న్యూస్‌కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో జేడీ వాన్స్ మాట్లాడుతూ.. 'రష్యాపై ఒత్తిడి పెంచేందుకు అధ్యక్షుడు ట్రంప్ కావాలనే భారత్‌పై అధిక టారిఫ్స్ విధించారు. ఆయిల్ ద్వారా వస్తున్న ఆదాయాన్ని ఆపాలనే లక్ష్యంతోనే ఈ చర్యలు. చమురు నుంచి వచ్చే ఆదాయం తగ్గిపోతే ఉక్రెయిన్‌పై దాడులు చేయడం మాస్కోకు కష్టతరమవుతుంది. దాడులను ఆపమని రష్యాను బలవంతం చేయడానికి ట్రంప్ దూకుడుగా ఆర్థిక ఒత్తిడి విధానాన్ని అవలంభించారు. భారత్‌పై సెకండరీ టారిఫ్స్ ఇందులో భాగమే. హత్యలను ఆపితే రష్యాను ప్రపంచ ఆర్థిక వ్యవస్థలోకి తిరిగి ఆహ్వానించొచ్చు. కానీ, దాడులు కొనసాగితే అది ఒంటరిగా ఉండాల్సి వస్తుంది' అని జేడీ వాన్స్ తెలిపారు.

## రేఖాగుప్తాకు జడ్ ప్లస్ ఉపసంహరణ

(మొదటి తరువాయి)

ఏర్పాట్లను తొలగించేందుకు నిర్ణయించింది. ఇకపై సీఎం భద్రత వ్యవహారాలను ఢిల్లీ పోలీసులు పర్యవేక్షించనున్నారు. సీఎం రేఖ గుప్తా సివిల్ లైన్స్‌లోని 'జన్ సున్‌వాయి' కార్యక్రమం నిర్వహిస్తున్న సమయంలో ఈ దాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు సక్రియా రాజేశ్‌భాయ్ ఖిమ్జీ ఆటోడ్రైవర్ అని, అతడు గుజరాత్‌లోని రాజ్‌కోట్‌కు చెందిన వాడని పోలీసులు తెలిపారు. ఘటనపై దర్యాప్తులో భాగంగా పోలీసులు.. సీఎం నివాసంలో భద్రతా లోపాలను కూడా గుర్తించారు. ఈ లోపాల కారణంగా పెను ప్రమాదం సంభవించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోనున్నారు. ఇందుకు సంబంధించిన నివేదికను హోం మంత్రిత్వ శాఖకు పంపించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి.

## రాముడిని ఎగతాళి చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది

(మొదటి తరువాయి)

రాముని అవమానించడం అలవాటే. కానీ బీజేపీకి రాముడు అంటే ప్రాణం, విశ్వాసం. రాముడు రాజకీయాల కోసం కాదు... ఈ దేశపు గుండె చప్పుడు అని ఆయన స్పష్టం చేశారు. రామ మందిర నిర్మాణం, ప్రాణ ప్రతిష్ఠ వంటి సందర్భాల్లో కాంగ్రెస్ వైఖరి ప్రజలు మర్చిపోలేరని, రాముని పట్ల ఉన్న ఆప్యాయతను బీజేపీ ఎప్పటికీ రాజకీయం చేయదని బండి సంజయ్ పునరుద్ఘాటించారు.

## బీఆర్ఎస్ అదృశ్యం ఖాయం

(మొదటి తరువాయి)

మహేశ్ కుమార్ గౌడ్.. జనహిత పాదయాత్ర వల్ల బీజేపీ, భారాస కు కడుపు నొప్పి వస్తుంది. కార్యకర్త త్యాగ ఫలితంగానే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ప్రజల్లో జరుగుతున్న వాస్తవాలను తెలుసుకునేందుకే జనహిత పాదయాత్ర చేపట్టాం. ఎప్పటి నుంచో పార్టీలో ఉన్న కార్యకర్తలను వదిలిపెట్టుకోబోమన్నారు. పేదవారి జీవిత కాల స్వప్నమైన ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నాం. పథకాలు రాని 10 శాతం వారే ఇబ్బంది పెడుతున్నారు .దీనిపై కార్యకర్తలు దృష్టి పెట్టాలి. బండి సంజయ్ వ్యాఖ్యల వల్లే బీసీ బిల్లు పెండింగ్ లో ఉంది. దేవుడి పేరు చెప్పకుండా బండి సంజయ్ మళ్ళీ గెలుస్తారా అని ప్రశ్నించారు. .అంబానీ, అదానీలకు కేంద్ర ప్రభుత్వం దోచి పెడుతుంది. క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినా పెట్రోల్, డీజిల్ ధరలు ఎందుకు తగ్గలేదు. 12 ఏళ్లలో రాష్ట్రానికి బీజేపీ ఏం చేసింది.? రాష్ట్రంలో జరిగిందంతా కాంగ్రెస్ హయంలోనే జరిగింది. 42 బీసీ రిజర్వేషన్స్ లో ముస్లింలకు 5.8 శాతం మాత్రమే వర్తిస్తుంది. ఇప్పటికే 4 శాతం ఉంది. అయినా బీజేపీ 10 శాతం అని తప్పుడు ప్రచారం చేస్తోంది. బీజేపీ ఎంపీల వల్ల బీసీ ప్రజలకు అన్యాయం జరుగుతుందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు .కరీంనగర్ బిజెపి ఎంపిలు దొంగ ఓట్లతో గెలిచారని టిపిసిసి ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. దొంగ ఓట్లతో గెలిచినట్టు- తమ దగ్గర ఆధారాలున్నాయని అన్నారు. మహేష్ మీడియాతో మాట్లాడుతూ..బిజెపి కేంద్రమంత్రి బండి సంజయ్ కి మెజారిటీ- ఎలా వస్తుంది? అని ఒకే డబుల్ బెడ్ రూమ్ ఇంట్లో 69 ఓట్లు- ఎలా ఉంటాయని ప్రశ్నించారు. బండి సంజయ్ అసలు బిసినే కాదని ఆయన దేశ్ ముఖ్ అని తెలియజేశారు. తెలంగాణలో ఓట్ల చోరిపై ఇసిని కలుస్తామని అన్నారు. ఎన్నికల సంఘం ఇలా ఉండటం మన దౌర్భాగ్యం అని ఆవేదనను వ్యక్తం చేశారు. నిజామాబాద్ ఎంపి అర్వింద్ గెలుపుపై కూడా అనుమానం ఉందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కొత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వాళ్లు 10 నెలలు ఖచ్చితంగా పార్టీ కోసం పనిచేయాలని తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు. కొత్తగా పార్టీలోకి వచ్చే వారికి అవకాశాలు ఉంటాయి కానీ పాత వారికి ముందు అవకాశం వస్తుందన్నారు. కరీంనగర్ లో కార్యకర్తల మీటింగ్లో మాట్లాడిన మీనాక్షి నటరాజన్.. ఓట్ చోరీ నీ ఆపాలంటే ఓటర్ లిస్ట్ పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ఆక్స్‌ఫర్డ్ స్థాయిలో ఉస్మానియా అభివృద్ధి

(మొదటి తరువాయి)

అనంతరం.. డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూమ్‌లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, వేం నరేందర్‌రెడ్డి, కోదండరామ్, ఓయూ వీసీ కుమార్ తదితరులు పాల్గొన్నారు. సోమవారం ఉస్మానియా యూనివర్సిటీని సందర్శించిన సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. కొందరు వ్యక్తులు.. ఉస్మానియా యూనివర్సిటీని కాలగర్భంలో కలపాలని చూశారని మండిపడ్డారు. కానీ ఓయూకు పూర్వ వైభవం తీసుకురావాలని తాము నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ఆ క్రమంలో 108 ఏళ్ల చరిత్ర కలిగిన వర్సిటీకి దళితుడిని వీసీ చేసి చూపించామన్నారు. దేశానికి యువ నాయకత్వం అవసరమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమానికి పురిటి గడ్డ ఉస్మానియా వర్సిటీనేనని గుర్తు చేశారు. యూనివర్సిటీలు సమస్యలపై చర్చలకే కాదు..సైద్ధాంతిక అంశాలకు వేదిక సైతం కావాలని ఆయన ఆకాంక్షించారు. సామాజిక, సాంకేతిక అంశాలపై చర్చలు జరపాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. 1938 సాయుధ రైతాంగ పోరాటానికి ఊపిరిలూదిన గడ్డ ఇది.. దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన శివరాజ్ పాటిల్, పీవీ నర్సింహారావు ఈ యూనివర్సిటీ విద్యార్థులే.. ఉత్తమ పార్లమెంటే రియన్‌గా గుర్తింపు పొందిన జైపాల్ రెడ్డి ఈ యూనివర్సిటీ విద్యార్థినే.. తెలంగాణ నలుమూలలా ఏ సమస్య వచ్చినా మొదట చర్చ జరిగేది యూనివర్సిటీలోనే..అని అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారిది ఉస్మానియా యూనివర్సిటీనే.. యాదయ్య, ఇషాన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర సాధనలో సమిధలయ్యారు.. ఎంతో మంది మేధావులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీది.. గత పదేళ్ల పాలనలో ఉస్మానియా యూనివర్సిటీని నిర్వీర్యం చేసే కుట్ర జరిగింది.. ఉస్మానియా యూనివర్సిటీకి పూర్వ వైభవం తీసుకురావాలని మేం ఆలోచన చేశాం.. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని యూనివర్సిటీలకు వీసీలను నియమించాం.. చదువుకుని చైతన్యం ఉన్న వారిని వీసీలుగా నియమించాం.. తెలంగాణ సమాజాన్ని చైతన్యపరిచే మేధా సంపత్తిని ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఆశిస్తున్నాం.. అన్నారు. దేశానికి యువ నాయకత్వం అవసరం.. దేశంలో 60 శాతం జనాభా 35 ఏళ్ల లోపు వారే.. ఇది మన దేశ సంపద.. 21 ఏళ్ల వయసులో దేశానికి సేవలంది

స్తున్నప్పుడు.. 21 ఏళ్ల యువకులు శాసన సభలో ఎందుకు అడుగుపెట్టకూడదు?.. తెలంగాణలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే ఆవేదన కలుగుతోంది.. యువతను గంజాయి, డ్రగ్స్ వ్యసనాలు పట్టి పీడిస్తున్నాయి.. గంజాయి, డ్రగ్స్ యువతను నిర్వీర్యం చేస్తున్నాయి.. ఆ వ్యసనాల నుంచి యువతను బయటపడేలా చేయాలి.. చదువు, చైతన్యం ఉంటేనే సమాజంలో రాణిస్తారు.. నా దగ్గర పంచడానికి భూములు లేవు, ఖజానా లేదు మీకు నేను ఇవ్వగలిగింది విద్య ఒక్కటే.. అన్నారు. మీ తలరాతలు మార్చేది చదువొక్కటే.. చదువు ఒక్కటే మిమ్మల్ని ధనవంతుల్ని చేస్తుంది, గుణవంతులను చేస్తుంది.. పేదరికం మాకు కొత్త కాదు.. ఆ పేదరికాన్ని చూసి వచ్చినవాళ్ళం.. పేదరికాన్ని పారద్రోలడం మాకంటే ఎక్కువ ఎవరికీ తెలియదు.. యూనివర్సిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజనీర్స్ కమిటీ వేయాలని అధికారులను ఆదేశిస్తున్నా.. ఉస్మానియా యూనివర్సిటీని స్టాన్ ఫర్డ్, ఆక్స్ ఫర్డ్ స్థాయిలో తీర్చిదిద్దుతాం.. ఉస్మానియా యూనివర్సిటీ చరిత్రకు నిలువెత్తు సాక్షిగా నిలవాలి.. ఉస్మానియా యూనివర్సిటీ- లేకపోతే తెలంగాణ రాష్ట్రమే లేదు.. యూనివర్సిటీ- అభివృద్ధికి ఏం కావాలో అడగండి.. అంచనాలు తయారు చేసి ఇవ్వండి..అని అన్నారు. మళ్లీ యూనివర్సిటీకి వస్తా.. ఆర్ట్స్ కాలేజీ వద్ద మీటింగ్ పెట్టి నిధులు మంజూరు చేస్తా..పోలీసులకు నేను ఆదేశిస్తున్నా.. ఆ రోజు యూనివర్సిటీ లో ఒక్క పోలీస్ కనిపించొద్దు.. నిరసన తెలిపే వారిని నిరసన తెలపనివ్వండి.. నేను రావొద్దని అడ్డుకునే వారికి సమాధానం చెప్పే చిత్తశుద్ధి నాకుంది.. కొంతమంది రాజకీయ నాయకులకు పదవులు పోయాయన్న ఆవేదన ఉంటుంది.. వాళ్ల కొడుకులను ఏదో చేద్దామనుకుంటే ఏదో అవుతున్నారని బాధ ఉంటది.. వారి ఉచ్చులో మీరు పడొద్దు.. సమస్య ఉంటే మాకు చెప్పండి.. మా మంత్రులు మీకు అందుబాటులో ఉంటారు.. కోదండరామ్ సార్ పై కుట్ర చేసి సుప్రీం కోర్టుకు వెళ్లి పదవి తొలగించారు.. ఇదేం పైశాచిక ఆనందం.. మళ్లీ కోదండరాం సార్ కు ఎమ్మెల్సీ ఇస్తాం..అని ప్రకటించారు. అపోహలకు లోను కాకండి.. అబద్ధాల సంఘం చెప్పే మాటలు నమ్మొద్దు..వాట్సాప్, సోషల్ మీడియాలో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారు.. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తో సెంట్రల్ యూనివర్సిటీలో సింహాలు, ఏనుగులు ఉన్నాయని ప్రచారం చేసి అడ్డుకున్నారు.. తెలంగాణలో సింహాలు, ఏనుగులు లేనేలేవు.. మానవ రూపంలో ఉన్న మృగాలు ఉన్నాయి.. వాళ్లు తెలంగాణ సమాజానికి పట్టిన చెదలు లాంటివారు.. వాళ్లు తెలంగాణ సమాజం బాగు కోరుకోరు.. వాళ్లు మళ్లీ వస్తే ఉస్మానియా యూనివర్సిటీని ఉండనివ్వరు.. మీ చదువుకు ఏం కావాలో అడగండి.. ఉస్మానియా యూనివర్సిటీని అభివృద్ధి చేసే బాధ్యత నాది అని సీఎం రేవంత్ తెలిపారు.

# ఢిల్లీ చేరుకున్న సీఎం రేవంత్, మంత్రులు

(మొదటి తరువాయి)

బీహార్‌లో రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న ర్యాలీలో సిఎం తదితర మంత్రులు పాల్గొంటారు. ఇకపోతే వెనుకబడిన వర్గాల వారికి 42 శాతం రిజర్వేషన్ల కోసం తెలంగాణ ప్రభుత్వం ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టులో వేసిన కేసులో ఇంప్లీడ్ కానుందని సమాచారం. రాష్ట్రపతి గవర్నర్ కు పంపిన బిల్లుల ఆమోదంపై రాజ్యాంగ బద్ధతను సవాలు చేస్తూ తమిళనాడు, కేరళ ప్రభుత్వాలు దాఖలు చేసిన పిటిషన్లపై సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ సారథ్యంలోని ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం విచారణ జరుపుతోంది. ఆరు నెలల క్రితం బీసీలకు 42??? రిజర్వేషన్లు కేటాయిస్తూ తెలంగాణ అసెంబ్లీ తీర్మానం చేసింది. దానిని గవర్నర్ కు పంపగా.. ఆయన కేంద్ర హోంశాఖ ద్వారా రాష్ట్రపతికి పంపారు. తమిళనాడు, కేరళ కేసుల్లో తెలంగాణ కూడా ఇంప్లీడ్ కావాలని బా విస్తోంది. ఈ మేరకు సుప్రీంకోర్టుద్వారా కేంద్రపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నాలు ప్రారంభించనుంది. ఇందుకోసం సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి చేరుకున్నారు. న్యాయ నిపుణులతో చర్చించనున్నట్టు- తెలుస్తోంది. బీసీ రిజర్వేషన్ల కోసం ఎంపిక చేసిన మంత్రి వర్గ ఉపసంఘం సభ్యులు మల్లు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు ఢిల్లీ వెళ్లారు. ఉదయం సీఎం రేవంత్ రెడ్డి ఈ మంత్రులకు పర్సనల్ గా కాల్ చేసి ఢిల్లీకి రావాలని కోరారు. దీంతో వరంగల్ పర్యటనలో ఉన్న సీతక్క, కరీంనగర్ పాదయాత్రలో ఉన్న పొన్నం ప్రభాకర్ సహా మిగిలిన మంత్రులు హుటాహుటిన ఢిల్లీ బయల్దే రివెళ్లారు. అక్కడ న్యాయ కోవిదులతో చర్చించి సుప్రీంకోర్టు లో పెండింగ్ లో ఉన్న కేరళ, తమిళనాడు కేసులో ఇంప్లీడ్ కానున్నారు. సెప్టెంబర్ 30 లోగా ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు గడువు విధించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా ఏర్పాట్లు- పూర్తి చేసింది. 2023 డిసెంబర్ లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీ సూచన మేరకు కులగణన నిర్వహించి బీసీల లెక్క తేల్చింది. ఈ మేరకు 42 రిజర్వేషన్లు కేటాయిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసింది. దీనిని ఎలాగైనా అమల చేయాలని చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్న ప్రభుత్వం కేంద్రానికి లేఖలు రాయడంతోపాటు- ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా సైతం నిర్వహించింది. పార్లమెంటు-లో నిరసన వ్యక్తం చేసింది. రాష్ట్రపతిని కలిసి నేరుగా విజ్ఞప్తి చేసేందుకు ప్రయత్నించగా అపాయింట్ మెంట్ దొరకలేదు. వీలైనంత త్వరగా బీసీ రిజర్వేషన్లను కొలిక్కి తేవాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారు.

## మోసం చేయండలో ఇద్దరు ఇద్దదే

(మొదటి తరువాయి)



చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ , సీఎం రేవంత్‌రెడ్డి కలిసి ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీని ఆటలో అరటిపండుగా మార్చారని ఎద్దేవా చేశారు. పెద్ద మోదీ, చిన్న మోదీ ఒకే రకంగా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఇద్దరూ కలిసి రాహుల్‌కు పెద్ద షాక్ ఇవ్వటం ఖాయమని జోస్యం చెప్పారు. ఉస్మానియాలో రేవంత్ రెడ్డి, కేసీఆర్ ప్రభుత్వం పునాది వేసిన భవనాలను ప్రారంభించారు. రేవంత్ రెడ్డి వికృత మాటలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. గత ముఖ్యమంత్రులతో పోల్చి చూస్తూ ప్రజలు రేవంత్ రెడ్డిని బండ బూతులు తిడుతున్నారు. రేవంత్ రెడ్డి జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతున్నారు. మా ప్రభుత్వం నిర్మించిన భవనాలకు రిబ్బన్ కట్ చేయడానికి తాపత్రయ పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రానికి ద్రోహం చేసిన పార్టీలు కాంగ్రెస్, బీజేపీ. రెండూ దొందూ దొందే. పెట్టు-బడులు, పరిశ్రమలు, విభజన హామీలు - అన్నింటిలోనూ బీజేపీ తెలంగాణకు మోసం చేసింది' అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత, ఎన్నికల హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తోంది. 20 నెలల కాంగ్రెస్ పాలన నచ్చకుంటే, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయాలి. కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన మరమ్మతులు ఈ ప్రభుత్వం చేయించడం లేదు. మోదీ, చంద్రబాబు ఆదేశాల మేరకు గోదావరి నీళ్లను దిగువకు పంపించేందుకు రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారు. గోదావరి నీళ్లు బకనకచెర్ల ప్రాజెక్టుకు, అక్కడి నుంచి తమిళనాడుకు వెళ్లాలని బీజేపీ ప్రభుత్వం రేవంత్‌కు ఆదేశాలిచ్చింది. అందుకే రేవంత్ కాళేశ్వరం ప్రాజెక్టుపై పగ పట్టారు. మోదీకి, రేవంత్‌కి అనేక పోలికలు ఉన్నాయి. కాంగ్రెస్ పాలన వల్లే తెలంగాణలో యూరియా సంక్షోభం వచ్చింది. ఒకవైపు యూరియా సంక్షోభం ఉంటే, రేవంత్ రెడ్డి సినిమా వాళ్లతో మీటింగ్ పెట్టు-కున్నారు. రేవంత్‌పై మాట పడకుండా బీజేపీ కాపాడుతోందని మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

## ఉద్యోగాల పేరుతో కాంగ్రెస్ మోసం

(మొదటి తరువాయి)

విధిస్తారా అని ప్రశ్నించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలన్నారు. ఒక్క విద్యార్థులే కాదు, యావత్ తెలంగాణ మీరు ఇచ్చిన మోసపూరిత హామీల గురించి నిలదీస్తున్నదని చెప్పారు ఆంక్షలతో, నిషేధాలతో నిరుద్యోగుల హృదయాల్లో రగులుతున్న నిరసన జ్వాలలను చల్లార్చలేరు. ఇనుప కంచెలు, బ్యారికెడ్లతో ప్రజా తిరుగుబాటును ఆపలేరు. పోలీసు బలం, బలగంతో విద్యార్థుల నిరసన జ్వాలలను చల్లార్చలేరు.ఉస్మానియా విద్యార్థి, నిరుద్యోగులు సింహాలై గర్జిస్తరు. ఉద్యోగాల పేరిట మీరు చేసిన మోసాన్ని ఎక్కడిక్కడ నిలదీస్తరు. మోసం చేసినందుకు ఉస్మానియా సాక్షిగా విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని హరీశ్ రావు అన్నారు. కేసీఆర్ హయాంలో ఓయూలో శంకుస్థాపన చేసిన నిర్మాణాలను ప్రారంభించడం తప్ప 22 నెలలుగా రేవంత్ రెడ్డి చేసిందేముందన్నారు. జాబ్‌క్యాలెండర్‌ను జాబ్ లెస్ క్యాలెండర్ చేశారని మండిపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ-కి వస్తున్న సందర్భంగా విద్యార్థులను ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామిక, పిరికిపంద చర్య అన్నారు. వెంటనే వారిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఒక్క విద్యార్థి మీద పోలీసు లాఠీ పడినా తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని హెచ్చరిస్తున్నాం. ఇందుకేనా విద్యాశాఖను, హోం శాఖను మీ వద్ద పెట్టు-కున్నది. ఒక్క విద్యార్థులే కాదు, యావత్ తెలంగాణ మీరు ఇచ్చిన మోసపూరిత హామీల గురించి నిలదీస్తున్నది. మొత్తం తెలంగాణ సమాజం మీద నిషేధాజ్ఞలు విధిస్తారా... ఏడో గ్యారంటీగా ప్రజాస్వామ్య పాలన అని చెప్పి, ఎమర్జెన్సీ రోజులను తిరిగి తెచ్చిండు రేవంత్ రెడ్డి అని విమర్శించారు. కేసిఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు నియామక పత్రాలు ఇవ్వడం. కేసీఆర్ హయాంలో ఓయూలో శంకుస్థాపన చేసిన నిర్మాణాలను ప్రారంభించడం తప్ప 22 నెలలుగా నువ్వు చేసింది ఏముంది రేవంత్ రెడ్డి?. జాబ్ క్యాలెండర్ జాబ్ లెస్ క్యాలెండర్ చేసారు. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలని మోసం చేసారు. నిరుద్యోగ భృతి పేరిట నయవంచన చేసారు. 22నెలల్లో 10 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా 60వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు- తప్పుడు ప్రచారం చేస్తున్నావు. నీ తప్పుడు ప్రచారంపై కడుపు మండిన విద్యార్థులు, నిరుద్యోగులు ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నవని మండిపడ్డారు. నెలల తరబడి విద్యార్థులు, నిరుద్యోగులు నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తుంటే నువ్వు ఢిల్లీకి చక్కర్లు కొడుతూ కాలం వెళ్లదీస్తున్నవు. గ్రంథాలయాల్లో పోలీసు లాఠీ చార్జీలు జరిపించిన అరాచక చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది.

RNI . TELTEL / 2022 / 83463
తరంగాలు
Tharangalu Daily News Paper

# ఎలుకల మందు తీసుకున్న యువకుడికి అరుదైన చికిత్స

## ప్రాణాలు కాబడిన యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ బృందం




**ఖమ్మం జిల్లా బ్యూరో/ఆగస్ట్ 25(తరంగాలు) ఖమ్మం :**
ఎలుకల మందు తీసుకున్న యువకుడికి హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ వైద్యులు అరుదైన చికిత్స చేసి ప్రాణాలు కాపాడారు.ఖమ్మం లోని ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్ & డయాబెటాలజిస్ట్ డాక్టర్.దిలీప్ కుమార్ సింగరాజు వివరాలు వెల్లడించారు.ఖమ్మం రూరల్ వెంకటాయపాలెం చెందిన 16 ఏళ్ల బాలుడు యలబత్తిని శ్రీ లక్షిత్ ఎలుకల మందు ( పసుపు భాస్వరం) విషాన్ని తీసుకున్నాడు.మొదట స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందాడు.అయితే కడుపు నొప్పి,వాంతులు, బలహీనమైన కాలేయ పనితీరు,కోగులోపతి,సెరిబ్రల్ ఎడెమాతో అతని పరిస్థితి మరింత తీవ్రంగా మారింది.అలాంటి పరిస్థితుల్లో తల్లిదండ్రులు హైటెక్ సిటీ లో ఉన్న యశోద హాస్పిటల్ ను ఆశ్రయించారు.అధునాతన చికిత్స అవసరం అని తెలుసుకొని యశోద హాస్పిటల్స్‌లో ఉన్న ఇంటర్నల్ మెడిసిన్,గ్యాస్ట్రో ఎంటరాలజీ, సైకియాట్రీ,వాస్కులర్ సర్జరీలో నిపుణులతో సహా నిపుణుల బృందం పేషంట్ శ్రీ లక్షిత్‌ను ఐసియులో చేర్చారు.అతనికి క్రిటికల్ సపోర్టివ్ థెరపీ, యాంటీ బయాటిక్స్, హెపాటోప్రొటెక్టర్లు, ఇంటెన్సివ్ మానిటరింగ్‌తో పాటు మూడు సెషన్ల హై-వాల్యూమ్ ప్లాస్మా ఎక్స్ఛేంజ్ (ప్లెక్స్) చేశారని పేర్కొన్నారు.ముఖ్యంగా పసుపు భాస్వరంతో ఎలుకల మందు చాలా ప్రమాదకరమైనది, వెంటనే చికిత్స అందించకపోతే శరీరంలో బహుళ అవయవ వైఫల్యానికి దారితీస్తుందని అన్నారు.ప్లాస్మా మార్పిడి,బహుళ విభాగ విధానం వంటి అధునాతన చికిత్సలు వెంటనే అందించడం యువ రోగి ప్రాణాలను కాపాడడంలో కీలకమైనవి.అతను బాగా కోలుకోవడం చూసి మేము సంతోషిస్తున్నాము అని అన్నారు.పూర్తి చికిత్స తర్వాత,అతని కాలేయ పనితీరు,గడ్డకట్టే విధానం గణనీయంగా మెరుగుపడిందన్నారు.2025 జూలై 29న అతను డిశ్చార్జ్ చేసామని అతనికి మానసిక చికిత్సతో పాటు కొన్ని కన్సల్టేషన్ తీసుకోవాలని డాక్టర్లు సూచించారు .అటువంటి విషపూరిత పదార్థాలను ప్రమాదవశాత్తు లేదా ఉద్దేశపూర్వకంగా తీసుకోవడంపై సరైన అవగాహన,నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు.యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ క్రిటికల్ కేర్ మరియు అత్యవసర వైద్యంలో ముందంజలో ఉందని అత్యాధునిక సౌకర్యాలు, సంక్లిష్ట వైద్య అత్యవసర పరిస్థితులకు 24 గంటలూ సంరక్షణ అందించే అత్యంత నైపుణ్యం కలిగిన నిపుణులు ఉన్నారన్నారు.

# పేదరికంతో చదువు ఆగిపోకూడదు

**-మాదిగ పేద విద్యార్థులకి ఆర్థిక సహాయం**
**-మహా ఆది సేవా సంస్థ సభ్యులు డాక్టర్ విజయకుమార్**



**వర్ధన్నపేట ప్రతినిధి, ఆగస్టు 25,తరంగాలు:**
మాదిగ నిరుపేద విద్యార్థులు ఉన్నతమైన చదువులు ఆర్థిక మేసులుబాటు లేక చదువు ఆగిపోకూడదని డాక్టర్ అల్వాల విజయకుమార్ అన్నారు. మహా ఆది సేవ సమితి(మాస్)మాదిగ కులంలోని పేద విద్యార్థులకి ఆర్థిక సహాయం చేయడం లో భాగంగా సోమవారం విద్యార్థి స్వస్థలం వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన నిరుపేద తండ్రిని కోల్పోయిన అనాథ విద్యార్థి బరిగల కావేరి వరంగల్ జిల్లా వాగ్దేవి కళాశాలలో ఇంజనీరింగ్ చదువుతుండగా ఫీజు, బుక్స్ నిమిత్తం మాస్ సంస్థ పెద్దలు డాక్టర్ అల్వాల విజయ్ కుమార్, డాక్టర్. సీనపెల్లి విక్రమ్ కుమార్, డాక్టర్ శివ శంకర్, డాక్టర్ సినపల్లి హరీష్, గాయల సుమన్, జోగుల సంపత్. విద్యార్థి బరిగల కావేరి (బీటెక్ సెకండియర్)కి రూ.10వేలు సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ పిలుపైన పే బ్యాక్ టు ది సొసైటీ సిద్ధాంతం మీద మాస్ సంస్థ గత 5 సంవత్సరాలుగా మాదిగ కులానికి చెందిన పేద విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని తెలిపారు. ఇప్పటి వరకు మన రెండు తెలుగు రాష్ట్రాలలో 205 మాదిగ విద్యార్థులకి సహాయం చేయడం జరిగినదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఇప్పటివరకు మొత్తం రూ. 25,88,208 రూపాయల సహాయం చేసినట్లు తెలిపారు. ఆర్థిక మేసులుబాటు లేక చదువు ఆగిపోకూడదని మాదిగ కులంలో పుట్టి ఉన్నత విద్యాభ్యశించి వివిధ హోదాలలో ఉద్యోగం చేస్తున్న అంబేద్కర్ వాదులు మాస్ లో సభ్యులుగా చేరి నెల నెల చందాలు వేసుకొని" మాస్ " రిజిస్టర్డ్ సంస్థ ద్వారా పేద పిల్లల చదువుకి అవసరమైన సహాయం చేయడం జరుగుతంది అని తెలియచేశారు. ఎవరైనా పేద మాదిగ విద్యార్థులు ఉన్నత విద్యకై ఆర్థికపారమైన ఇబ్బంది ఉన్న , పేద విద్యార్థులకి సహాయం చేయదలచిన దాతలు క్రింద నెంబర్ 9010730380 కి కాల్ చేయగలరని తెలిపారు.

# ప్రజల ప్రాణాలను లెక్కచేయని మున్సిపల్ అధికారులు




**కేసముద్రం,మహబూబాబాద్, ప్రతినిధి, ఆగస్టు. 25, తరంగాలు:**
పారిశుద్ధ్య పనులను చేయకుండా ప్రజల ప్రాణాలను లెక్కచేయకుండా మున్సిపల్ అధికారులు చెలగాటమాడుతున్నారని సిపిఐ మండల కన్వీనర్ చొప్పరి శేఖర్, సిపిఐ మండల నాయకులు, ఏఐటియుసి మండల కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. సోమవారం కేసముద్రం మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట పారిశుధ్యం పై అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా చొప్పరి శేఖర్, మంద భాస్కర్ మాట్లాడుతూ కేసముద్రం మున్సిపాలిటీగా ఏర్పడితే అభివృద్ధి జరుగుతుందని ప్రజల ఆశ పడితే అవి అడియాసలు అయ్యాయని అన్నారు. మున్సిపల్ గా ఏర్పడినప్పటి నుంచి సమస్యలు విలాయతాండవం చేస్తున్నాయన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి కేటాయించిన నిధులు ఏమయ్యాయి అని ప్రశ్నించారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం సూచనలు, ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఆదేశాలను బేఖాతరు చేస్తూ కేసముద్రం మున్సిపాలిటీ విలీన గ్రామాల్లో అందుకు విరుద్ధంగా మున్సిపాలిటీ వ్యవహరిస్తున్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు నెల క్రితం పారిశుధ్యం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని, దోమల నివారణకై ఫాగింగ్ చేయించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో వార్డు ఆఫీసర్ కు మెమోరాండం ద్వారా విన్నవించిన నేటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని విమర్శించారు. ప్రజా సమస్యలపై స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. వర్షాకాలం నేపథ్యంలో దోమలు స్వైర విహారం చేస్తూ, రాత్రనకా పగలనకా కంటిమీద కునుకు లేకుండా దోమలు చేస్తున్నాయని అన్నారు. దోమల వల్ల ప్రజలు విష జ్వరాలు, వ్యాధులకు గురవుతున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉంటూ ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్నారని అన్నారు. వీధిలైట్లు లేక రాత్రి వేళల్లో విష పురుగులు సంచరించడం వల్ల బయటకు వెళ్లాలంటే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారన్నారు. రక్షిత మంచినీటి పథకం ద్వారా శుద్ధమైన నీటిని ప్రజలకు అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాటర్ ట్యాంకులు శుభ్రం చేయకపోవడం వలన నాచు పెరిగి మురికి నీరు రావడంతో ప్రజలు గజ్జి, గుర్రై ఇబ్బంది పడుతున్నారన్నారు. తక్షణమే మున్సిపాలిటీ అధికారులు స్పందించి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న దోమల నివారణకై ఫాగింగ్ చేపట్టాలని, వాటర్ ట్యాంకర్ నుశుభ్రపరచాలని,పారిశుధ్యం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. సిపిఐ నాయకులు కాసు సాయి చరణ్, ఎస్ కే ఇమామ్, వడ్డెబోయిన లక్ష్మీనరసయ్య, భూక్య శ్రీను, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# కవిత నాయకత్వంలో జాగృతి బలోపేతానికి కృషి చేయాలి

**గంధసిరి వేణుగిరగాని శ్యామ్ గౌడ్**




**మహబూబాబాద్,ప్రతినిధి, ఆగస్టు. 25, తరంగాలు:**
కల్వకుంట్ల కవిత నాయకత్వంలో తెలంగాణ జాగృతి సంస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ జాగృతి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు అధ్యక్షుడు కంచర్ల శివారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఆల్వల జితేందర్, రవి రాథోడ్ మహబుబాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా మహుబాద్ జిల్లా జాగృతి యువజన అధ్యక్షుడు గందసిరి వేణు మరియు గిరగాని శ్యామ్ గౌడ్ ఆధ్వర్యంలోమహబుబాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాలకు ఇచ్చిన హామీలు అమలు చేసేంతవరకు ప్రజల తరుపున పోరాటం చేయాలని పిలుపునిచ్చారు రాబోయే రోజుల్లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో జిల్లా కమిటీలు ఏర్పాటు చేసి కార్యక్రమాలు ప్రజాల పక్షాన నిరంతరం పోరాటం ఉంటుందని తెలిపారు తోలిసారి. మహబూబాద్ విచ్చేసిన సందర్భంగా శాలువాలతో చిరు సన్మానం చేయాడం జరిగింది.ఈ కార్యక్రమంలో , సత్యనారాయణ, వెంకట్, వీరెందర్, వేణు ,గణేష్, హర్షిత్ ,చిర్ర సాయి,తదితరులు పాల్గొన్నారు.

# రవాణా శాఖలో పెంచిన సర్వీస్ చార్జీలు తగ్గించాలి

**రాష్ట్ర ప్రభుత్వం దిష్టి బొమ్మ దహనం**
**మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం వి ఐ స్వర్ణలతకి వినతి పత్రం**







**ఖమ్మం జిల్లా బ్యూరో/ ఆగస్టు25(తరంగాలు) ఖమ్మం**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రవాణా శాఖలో సర్వీస్ ఛార్జీలు టాక్స్ లు పెంచడం దుర్మార్గపు చర్యని సిఐటియు జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణు అన్నారు.సర్వీస్ చార్జీలు పెంచడం వలన అనేకమంది ప్రజలు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణలో అధికారంలో వచ్చిన కాంగ్రెస్,బిజెపి చేసిన చట్టాలను అమలుపరుస్తుందని,ఇలాంటి చట్టాలను అమలు చేయమని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఆటో డ్రైవర్లకు 12 వేల రూపాయలు ఇస్తామని ఇప్పుడు మటుకు ఇవ్వలేదని ఇవ్వకపోగా రవాణా రంగా కార్మికులకు గుదిబండ లాగా సర్వీస్ ఛార్జింగ్ పెంచడం ఏమాత్రం సబబు కాదని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాన్స్పోర్ట్ జిల్లా కార్యదర్శి జిల్లా ఉపేందర్,సిఐటియు జిల్లా నాయకులు ధరావత్ రాందాస్, నాయకులు బోట్ల సాగర్,వనం వీరభద్రం, రాములు,రెడ్డి, నరేష్,వేణు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరులో అయ్యంగార్ బేకరీ లో దారుణం

**కాలం చెల్లిన బూజు కేకులు విక్రయం నలుగురికి అస్వస్థత**







**తొర్రూర్ ఆగస్టు 25 తరంగాలు...**
మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని బెంగళూరు అయ్యంగార్ బేకరీలో కాలం చెల్లిపోయిన బూజు పట్టిన కేకులను విక్రయించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన సంఘటన కలకలం రేపింది. బేకరీలో కొనుగోలు చేసిన కేకులు తినడంతో నలుగురు వ్యక్తులు వాంతులు, విరేచనాలతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.బేకరీలో పదార్థాల తయారీ, వాడే ముడి సరుకు, సిబ్బంది శుభ్రత వంటి కనీస జాగ్రత్తలు పాటించకపోవడమే ఈ ఘటనకు కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇలాంటి నిర్లక్ష్యం వలన ప్రజలు ఎప్పుడైనా వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటనపై పట్టణ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని తాకట్టు పెట్టి లాభాల కోసం నాసిరకమైన పదార్థాలు అమ్మే బేకరీ నిర్వాహకులపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ విభాగం వెంటనే బేకరీలో తనిఖీలు చేసి కాలం చెల్లిన పదార్థాలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# మట్టి విగ్రహాలు వాడండి -పర్యావరణాన్ని కాపాడండి





**కేసముద్రం, మహబూబాబాద్ ప్రతినిధి, ఆగస్టు.25, తరంగాలు:**
రాబోయే వినాయక చవితి సందర్భంగా ప్రజలు మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను మాత్రమే ఉపయోగించాలని జనవిజ్ఞాన వేదిక కేసముద్రం మండల అధ్యక్షులు చిర్ర యాకాంతం గౌడ్, ప్రధాన కార్యదర్శి బండారు నరేందర్ గౌడ్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు పత్రికా ప్రకటన విడుదల చేసిన అనంతరం "ప్రతి సంవత్సరం వినాయక చవితి అనంతరం ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పిఓపి) విగ్రహాలను నదులు,చెరువులు, కాలువల్లో నిమజ్జనం చేయడం వలన నీటి కాలుష్యం తీవ్రంగా పెరుగుతోంది అన్నారు. ఆ విగ్రహాల్లో వాడే కెమికల్ రంగులు నీటిని కలుషితం చేసి, చేపలు మరియు జలచరాల ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తున్నాయనీ తెలిపారు. చివరికి ఇది మనిషి ఆరోగ్యానికే హానికరమవుతోంది అని ఆందోళన వ్యక్తం చేశారు.ఇదే సమయంలో మట్టితో తయారు చేసిన విగ్రహాల ప్రాముఖ్యతను వివరించారు.మట్టి విగ్రహాలు నీటిలో కరిగిపోవడం వలన పర్యావరణానికి ఎటువంటి నష్టం కలగదని, మట్టి తిరిగి నేలలో కలిసిపోయి భూమి సారాన్ని పెంచుతుందని తెలిపారు. గ్రామీణ కళాకారులను ప్రోత్సహించడంలో కూడా ఇది ఉపయోగకరమని, స్థానిక కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో మట్టి విగ్రహాల వాడకం సహకరిస్తుందని అన్నారు.ప్రజలందరూ పర్యావరణ హిత దృక్పథంతో ముందుకు వచ్చి మట్టి విగ్రహాలను మాత్రమే వినియోగించాలనీ, శుభ్రమైన వాతావరణాన్ని భవిష్యత్తు తరాలకు అందించడంలో భాగస్వాములు కావాలని జనవిజ్ఞాన వేదిక నాయకులు పిలుపునిచ్చారు.

జాతీయ దిన పత్రిక తరంగాలు RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు**

**యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిమెట్ల వెంకట్.**



**పాలేరు ఆర్సీ,25ఆగస్టు (తరంగాలు )**
తెలంగాణా రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 27వ తేదీ నుండి సెప్టెంబర్ ఆరో తేదీ వరకు నిర్వహించబోయే శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ మండపాలకు దుర్గామాత మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వడానికి అంగీకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వానికి ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ,విద్యుత్ శాఖ మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి యువజన కాంగ్రెస్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు తగు జాగ్రత్తలు పాటిస్తూ పోలీసు స్టేషన్ లో కలిసి పర్మిషన్ తీసుకుని మండపాల ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా ఉత్సవ కమిటీ సభ్యులను యువకులను వారు కోరారు.

# కేసముద్రం మండల స్థాయి టి.ఎల్.ఎమ్. మేళా



**కేసముద్రం,మహబూబాబాద్ ప్రతినిధి, ఆగస్టు. 25,తరంగాలు:**
కేసముద్రం మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి పర్యవేక్షణలో జిల్లా విద్యాశాఖ ఆదేశానుసారం జడ్.పి.హెచ్.ఎస్ కేసముద్రం (స్టే)లో టి ఎల్ ఎం మేళా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జెడ్ పి ఎస్ ఎస్ కేసముద్రం (స్టే) ప్రధానోపాధ్యాయులు బి.రాజు జెడ్ పి ఎస్ ఎస్ కల్వల హెచ్ఎం బండారు నరేందర్ కేసముద్రం(వి) హెచ్.ఎం వి. రాజశేఖర్, జడ్.పి.హెచ్.ఎస్ ఉప్పరపల్లి హెచ్ఎం కే. చంద్రశేఖర్ పాల్గొన్నారు. టిఎల్ఎం మేళాలో కేసముద్రం మండలంలోని ప్రాథమికోన్నత మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మండలం నుంచి 30 పాఠశాలల గైడ్ టీచర్స్ పాల్గొన్నారు. తెలుగు, ఆంగ్లం, గణితం మరియు పరిసరాల విజ్ఞానంలో వివిధ రకాలైన బోధనా కృత్యాలు తయారు చేసుకుని వచ్చి బోధనభ్యాసనములు ఏ విధంగా ఉపయోగపడతాయో వివరించారు.టిఎల్ఎం మేళా కృత్యాలను మదింపు చేయడానికి ఏ. అశోక్ , జి యాదగిరి ఏ.భాస్కర్ జడ్జిలుగా వ్యవహరించారు. టి ఎల్ ఎం కార్యక్రమాన్ని పి. సత్యనారాయణ గ్రంథస్తం చేశారు.ఈ కార్యక్రమంలో అన్ని కాంప్లెక్స్ ల సి ఆర్ పి లు పాల్గొన్నారు.

# ప్రజావాణి లో తహసీల్దార్ కు బీజేపీ నాయకుల వినతి..

**- మండల వ్యాప్తంగా పారిశుద్ధ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్.**






పాలేరు ఆర్సీ,25 ఆగస్టు ( తరంగాలు) :
మండలవ్యాప్తంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని బీజేపీ నాయకులు ప్రజావాణిలో కూసుమంచి తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. సోమవారం తహసీల్దార్ కార్యలయంలో తహసీల్దార్ కు మండల బీజేపీ అధ్యక్షురాలు చందనబోయిన పుణ్యవతి ఆధ్వర్యంలో నాయకులు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పుణ్యవతి మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా జిల్లా పార్టీ అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు, సూచనమేరకు వినతిపత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. మండలంలో యూరియా ప్రధానసమస్యగా మారిందని, పంచాయతీలకు పాలకవర్గం లేకపోవడంతో పారిశుధ్యం పడకేసిందని అన్నారు. దీంతో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని, ప్రజలు ఇబ్బందులకు గురైయ్యే అవకాశం ఉందని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. మండలకేంద్రంలో బస్టాండ్ లేక అనేక ఇబ్బందులకు ప్రయాణీకులు గురవుతున్నారని అన్నారు. వెంటనే బస్టాండ్ సమస్య పరిష్కరించాలన్నారు. వీధిదీపాల సమస్యకూడా వేధిస్తుందని, గ్రామాలలో నెలకొన్నసమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని వినతిలో కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విజయరెడ్డి, మండల స్థానిక సంస్థల ఎన్నికల ఇన్చార్జిగా టేకుమట్ల వీరుగౌడ్, స్టేట్ కౌన్సిల్ నెంబర్ గడ్డం వెంకటేశ్వర్లు, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు రవి రాథోడ్, మండల ప్రధాన కార్యదర్శులు గుగులోత్ మహేందర్ నాయక్, కోరుట్ల వీరన్న, జిల్లా నాయకులు బెల్లం మురళి, కొత్త శ్రీనివాసరెడ్డి, కోడి వెంకన్న, గుండా ఉపేందర్ రెడ్డి, బద్దం వెంకటరెడ్డి, ఆడపు మధు, మోతీలాల్, పిట్టల వేణు, తదితరులు పాల్గొన్నారు.

# మండల సమగ్ర అభివృద్ధి కోసం సమరశీల పోరాటాలు

**-ప్రజా ఉద్యమాల ద్వారనే సీపీఎం బలోపేతం**
**-పేద ప్రజలకు పోరాటం చేసేది ఎర్రజెండానే**
**-స్థానిక ఎన్నికల్లో కోసం నిరంతర కృషి చేయాలి**
**-సీపీఎం పార్టీ లో పలువురు చేరిక**
**- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు**



**జఫర్గడ్ ప్రతినిధి, ఆగస్టు 25,(తరంగాలు):**
మండల అభివృద్ధి కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు రాపర్తి రాజు, పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావేశం కాట సుధాకర్ అధ్యక్షన సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా రాజు హాజరై మాట్లాడుతూ జఫర్గడ్ సమగ్ర అభివృద్ధి కోసం సిపిఎం పార్టీ సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని తెలియజేశారు. మండలంలో స్థానిక సమస్యలు అంతర్గత రోడ్లు అధ్వానంగా ఉన్నాయని మండిపడ్డారు. గ్రామాలలో పారిశుధ్య లోపించి ప్రజలకు సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. వెంటనే స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాలలో ఎక్కడపడితే అక్కడ అంతర్గత రోడ్లు ఇటీవల కురిసిన వానలతో చిత్తడిగా మారాలని తెలియజేశారు. గ్రామపంచాయతీ అధికారులు కలిగించుకొని గ్రామాలలో నెలకొన్న గ్రామ సమస్యలు, అంతర్గత రోడ్లు వెంటనే బాగు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఇబ్బందులను పరిష్కరించాలని, సిపిఎం పార్టీ నిరంతరం పోరాడుతుందన్నారు. అనునిత్యం రైతుల కోసం, పేదల కోసం, కార్మికుల కోసం, అన్నగారిన వర్గాల కోసం ప్రజల హక్కుల సాధన కోసం అనేక ప్రజా ఉద్యమాల పోరాటాలు చేస్తూ ప్రజల పక్షాన నిలబడుతున్న కమ్యూనిస్టు పార్టీ సిపిఎం అన్నారు. గ్రామాలలో స్థానిక ఎన్నికలు నిర్వహించకపోవడం వలన గ్రామాలలో ఎక్కడపడితే అక్కడ సమస్యలు అవతారం ఇస్తున్నాయని అన్నారు. గ్రామాలలో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ , పారిశుద్ధ్యం లోపించి అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. జఫర్గడ్ మండలంలో రిజర్వాయర్ పనులు ఎక్కడ పడితే అక్కడ ఆగిపోయాయని అన్నారు. దీంతో రైతులకు పంట పొలాలకు సాగునీరు అందిన పరిస్థితి ఏర్పడిందన్నారు. పెండింగ్ లో ఉన్న రిజర్వాయర్ కాల్వ పనులు వెంటనే పూర్తి చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.ప్రజలు, కార్మికులు, రైతులు, కర్షకులు ఎదుర్కొంటున్నఅనేక సమస్యలు సమస్యలను సిపిఎం పార్టీ నిరంతరం పోరాటాలు చేస్తున్న పార్టీ అన్నారు.సిపిఎం పార్టీలో పలువురు చేరిక సిపిఎం పార్టీలోకి కోనూరు, జఫర్గడ్ గ్రామాలకు చెందిన పలువురు యువకులు, నాయకులు సిపిఎం పార్టీలో చేరడం జరిగింది. సిపిఎం పార్టీలోకి పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించడం జరిగింది. పార్టీలో చేరిన వారు కనకయ్య, కుమారస్వామి, కుమార్, బాపు, సతీష్, నాగరాజు, వినోద్, యాకమ్మ, సిద్ధు, పవన్ చారి, శ్రీకాంత్, పలువురు సిపిఎం పార్టీలో చేరడం జరిగింది. పార్టీలో చేరే వారికి పార్టీ అండగా ఉంటుందని దీవా వ్యక్తం చేశారు. అనేక గ్రామంలో సమస్యలు నిత్యకృతంగా ఉన్నాయని, పార్టీలో చేరిన నాయకులు నిరంతరం పార్టీ బలోపేతానికి, రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీలకు కోసం నిత్యం పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సభ్యులు రాపర్తి సోమయ్య, షబానా, పార్టీ మండల కార్యదర్శి గుండెవేని రాజు, మండల కమిటీ నాయకులు నక్క యాకయ్య, నల్ల తీగల శ్రీను, అజయ్, శంషుద్దీన్, నరసింగం, చిరంజీవి, బిక్షపతి, యాదగిరి, అప్సర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను వేధిస్తున్న రేవంత్ సర్కార్

**ఎరువులు అందించకపోవడం సిగ్గుచేటు**
**ప్రభుత్వంపై మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే పెద్ది**



**నర్సంపేట ఆగస్టు 25 తరంగాలు :**
పంట వేసుకున్న రైతుకు కావాల్సిన కనీస ఎరువులను రాష్ట్ర ప్రభుత్వం అందించకపోవడం సిగ్గుచేటని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు పిలుపుమేరకు నియోజకవర్గంలోని నెక్కొండ మండల కేంద్రంలో మండల పార్టీ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన రైతు ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ రెండు పార్టీలు కూడా యూరియా కొరత సృష్టించి రైతులను మోసం చేస్తున్నారని రెండు ప్రభుత్వాలు పార్టీలు ఒకరిపై ఒకరు నెపం వేసుకొని తప్పించుకు తిరుగుతున్నారన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రైతులు తీవ్ర కష్టాలను ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. రైతులకు సరైన సమయంలో యూరియాను అందించడంలో రేవంత్ రెడ్డి సర్కారు విఫలమయిందని ఆరోపించారు. అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను మరిచిన రేవంత్ రెడ్డి తన అధిష్టానానికి మాత్రం మూటలు మోయడానికి వంద సార్లు ఢిల్లీ వెళ్లాడని ఒక్కసారైనా రైతుల కోసం మాట్లాడారా అని ప్రశ్నించారు. నానో యూరియా పైన రైతులకు సరైన అవగాహన కల్పించకుండానే షరతులు పెట్టి యూరియా బస్తాలు కొనాలంటే నానో యూరియా కొనాలని రైతులను వేధిస్తున్నారని బయట మార్కెట్లో నానో యూరియా తక్కువ ధరకు లభించినప్పటికీ రైతులకు అధిక ధరకు నానో యూరియాను బలవంతంగా అమ్ముతూ రైతులను ఆర్థికంగా దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు నర్సంపేట నియోజకవర్గంలో ప్రతి చోట వేల మంది రైతులు యూరియా కోసం ఆందోళన చేస్తుంటే స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు నర్సంపేట నియోజకవర్గం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు ఇంత అసమర్థమైన జవాబు దారి తనం లేని ఎమ్మెల్యేను ప్రజలు జీవితంలో చూడలేదన్నారు. కాంట్రాక్టు పనులలో సంక్షేమ పథకాల పేరుతో కమిషన్లు వసూలు చేయడమే తప్ప నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గ అభివృద్ధిని ఏనాడు పట్టించుకోలేదన్నారు గాలికి గెలిచిన ముఖ్యమంత్రి గాలిలో గెలిచిన ఎమ్మెల్యే రైతుల యూరియా సమస్య పట్ల చిత్తశుద్ధి లేదన్నారు నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నప్పుడు రైతులను కంటికి రెప్పలా కాపాడుకున్నాడని ఏనాడు కూడా యూరియా కొరత అనే సమస్య ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకొని రైతులను ఆదుకున్న చరిత్ర బి ఆర్ ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. రాష్ట్రంలోని రైతులకు రెండు పంటలకు సరిపడా సాగునీరు అందించి ఎరువులు అందించి పెట్టుబడి సహాయం కింద రైతుబంధు అందించి రైతును ఆదుకున్నది కేసీఆర్ ప్రభుత్వమే నన్నారు ఓట్ల కోసం రైతులకు అనేక హామీలు ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత రైతులను ఏ దుస్థితికి కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిందో గత నెల రోజులుగా యూరియా కొరకు ఆందోళన చేపడుతున్న రైతులను చూస్తే అర్థమవుతుందన్నారు. యూరియా దొరకడం లేదని రైతులు వేల సంఖ్యలో రోడ్డెక్కి ధర్నాలు చేస్తుంటే చెప్పులు లైన్ లో పెట్టి ఇబ్బందులు పడుతుంటే పి ఆర్ ఎస్ పార్టీ వాళ్లే కావాలనే ధర్నాలు చేపిస్తున్నారని సాక్షాత్తు మంత్రి చెప్పడం సిగ్గుచేటన్నారు దమ్ముంటే క్యూ లైన్ లో యూరియా కోసం నిలబడ్డ రైతుల వద్దకు వస్తే కాంగ్రెస్ పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలు నాయకుల పరిస్థితి ఏమిటో బయటపడుతుందన్నారు. రాష్ట్రాన్ని నడిపే కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వం బిజెపి పైన నెట్టుతున్నారని కేంద్రం నడిపే బిజెపి పార్టీ కాంగ్రెస్ పార్టీ మీద నేడుతున్నారని ఎవరు ఏది నెట్టిన ఒకరు చిన్న దొంగ ఇంకొకరు పెద్ద దొంగ అని విమర్శించారు రాష్ట్రానికి రావాల్సినటువంటి యూరియా కేసీఆర్ నాయకత్వంలో పది సంవత్సరాల బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో మే 30 వరకు వానకాలం సీసన్ కు 40 శాతం మించి ప్రాథమిక సహకార సంఘం గోదాములలో నిలువ ఉంచడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి కి మంత్రులకు ఎమ్మెల్యేలకు 12 శాతం కమిషన్ల పైనున్న చిత్తశుద్ధి రైతుల పట్ల లేకపోవడమే ఈ దుస్థితికి కారణమన్నారు రైతులు 10 ఏళ్ల తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పరిస్థితి కంటే ఇంకా ఘోరమైన పరిస్థితికి వచ్చారని రైతుల యూరియా సమస్యను తీర్చకపోతే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు తగిన బుద్ధి చెబుతారని పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సంఘని సూరయ్య సీనియర్ నాయకులు పిఎసిఎస్ చైర్మన్ మారం రాము డైరెక్టర్ క్లస్టర్ బాధ్యులు మండల పార్టీ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ పార్టీ బాధ్యులు అనుబంధ సంఘాల నాయకులు రైతు నాయకులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# పలు పాఠశాలలను సందర్శించిన ఎంఈవో..

**- మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన ఎంఈవో. బీ వీ రామాచారి.**
**- కేజీబీవీలో విద్యార్థులతో కలిసి భోజనం..**
**- మెనూ ప్రకారం వండి, వడ్డించాలని సిబ్బందికి సూచన.**
**- ఉపాధ్యాయులు ఉన్నతమైన బోధన చేయాలి..**







**పాలేరు ఆర్సీ, 25 ఆగస్టు (తరంగాలు) :**
ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉన్నతమైన శిఖరాలు అధిరోహించేందుకు దోహదపడే విధంగా బోధన చేయాలని మండల విద్యాధికారి బీవీ రామాచారి కోరారు. సోమవారం మండలంలోని జీళ్లచెరువు ప్రాథమిక పాఠశాల, కూసుమంచి ప్రాథమిక పాఠశాల, గంగబండతండ ప్రాథమిక పాఠశాల, కేజీబీవీ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని మధ్యాహ్న భోజనం పరిశీలించారు. సిబ్బంది మెనూ ప్రకారం వండి విద్యార్థులకు వడ్డించాలని సూచించారు. ప్రభుత్వం అన్ని విధాల ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పింస్తుందని తెలిపారు. ప్రభుత్వం ఆశయాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు భోధన చేసి విద్యార్థుల ఉన్నతికి పాటుపడాలని కోరారు. అనంతరం గంగబండ తండ సమీపంలోని కేజీబీవీ ని సందర్శించి విద్యార్థులతో పాటు కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. వంటశాలను ప్రత్యేకంగా పరిశీలించి పరిశుభ్రత పాటించాలని, నాణ్యమైన భోజనం విద్యార్థినీలకు అందించాలన్నారు. అనంతరం కేజీబీవీలో పలు రికార్డులను తనిఖీ చేశారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమాలలో ఎంఈవోతో పాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ దిన పత్రిక RNI . TELTEL / 2022 / 83463
తరంగాలు
Tharangalu Daily News Paper

# నీట్ అకాడమీలపై చర్యలు తీసుకోవాలి

**-అనుమతులు లేకుండా ఇంటర్ తరగతులు నిర్వహిస్తున్న అకాడమీలు**
**-డిఎస్ఎఫ్ఐ జాతీయ సహాయ కార్యదర్శి మాళోత్ శాంతి కుమార్**
**-భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ఆందోళన**




**ఖమ్మం జిల్లా బ్యూరో/ఆగస్టు25(తరంగాలు) ఖమ్మం:**
భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (డిఎస్ఎఫ్ఐ), ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలో అనుమతులు లేకుండా ఇంటర్మీడియట్ తరగతులు నిర్వహిస్తున్న అకాడమీలపై చర్యలు తీసుకోవాలని స్థానిక బ్యాంకు కాలనీ డిఎమ్ జూనియర్ కళాశాల ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు.పెద్ద ఎత్తున నినాదాలు చేసారు,కాసేపు విద్యార్థి సంఘ నాయకులకు అకాడమీ యాజమాన్యాలకు మధ్య వాగ్వాదా నెలకొంది.ఈ సందర్భంగా డిఎస్ఎఫ్ఐ జాతీయ సహాయ కార్యదర్శి మాళోత్ శాంతి కుమార్,రాష్ట్ర అధ్యక్షులు బి.వీరభద్రం,రాష్ట్ర కోశాధికారి గుగులోత్ సూర్య ప్రకాష్ మాట్లాడుతూ ఖమ్మం పట్టణంలో అనేక నీట్ కోచింగ్ సెంటర్లు వేరు వేరు అకాడమీల పేరుతో నిర్వహిస్తూ లక్షల రూపాయల ఫీజులు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వసూళ్ళు చేస్తున్నారనీ,ఆయా కోచింగ్ సెంటర్లపై ప్రభుత్వ నియంత్రణ లేకపోవడంతో ఇదే అదునుగా భావించిన కోచింగ్ సెంటర్ల యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులను తీవ్రమైన ఒత్తిడులకు గురిచేస్తూ ఫీజులు చెల్లించాలని జలగల్లాగా పట్టి పీడిస్తున్నారనీ,ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా కొన్ని అకాడమీలు ఇతర కళాశాలల పేరుతో ఇంటర్మీడియట్ అడ్మిషన్లు చేసి బాహ్యాటంగా ఇంటర్మీడియట్ తరగతులు నిర్వహిస్తున్నారని,అకాడమీలలో నీట్ కోచింగ్ పొందే విద్యార్థులలో మొదటి,రెండవ సంవత్సరం చదువుతున్న వారే ఎక్కువ అనీ,అక్కడ కోచింగ్ పొందే విద్యార్థులకు తాము ఏ కళాశాలలో ఇంటర్మీడియట్ అడ్మిషన్ పొందారో తెలియదనీ,కనీసం తమ కళాశాల పేరేంటో తెలియదనీ,అడ్మిషన్ల చేర్పింపు సమయంలో తమకు అన్ని రకాల అనుమతులు ఉన్నట్లు నమ్మబలికి చివరికి ఏదో ఓ కళాశాల పేరుతో అడ్మిషన్ చేస్తారనీ,విద్యార్థులను, తమ తల్లిదండ్రులను మోసగించే ఇటువంటి చర్యలు ఎలా చట్టబద్ధమైనవో ఇంటర్మీడియట్ బోర్డు అధికారులే సమాధానం చెప్పాలని కోరారు.లాంగ్ టర్మ్ ,షార్ట్ టర్మ్, క్రాష్ కోర్స్,లియో,ఎయిమ్స్,జిప్మర్,నీట్ 20 స్పెషల్ ఫోకస్డ్ బ్యాచ్ పేరుతో,టాప్ మార్కులు,సింగిల్ డిజిట్,డబుల్ డిజిట్,ట్రిపుల్ డిజిట్ ర్యాంకుల పేరుతో తల్లిదండ్రులను ప్రైవేట్,కార్పోరేట్ మాయాజాలంలోకి దింపి లక్షల రూపాయలు వసూళ్ళు చేస్తున్నారన్నారని వారు ఆరోపించారు.ఖమ్మం పట్టణంలో శ్రీచైతన్య,నారాయణ,డాక్టర్స్ మెడికల్ అకాడమీ,ఎలైట్ మెడికల్ అకాడమీ,ఆకాష్,శ్రీ వైవిధ్య మెడికల్ అకాడమీ,ప్రజ్ఞ,ఫిజిక్స్ వాలా,పిటిఆర్ ఆర్యభట్ట,రైట్ వే కోచింగ్ సెంటర్లు విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడి చేస్తున్నాయన్నారు.తక్షణమే అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా ఇంటర్మీడియట్ తరగతులు నిర్వహిస్తున్న కోచింగ్ సెంటర్లపై,ఈ వ్యవహారంలో భాగమైన కళాశాలలపై జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి తగు చర్యలు తీసుకోవాలనీ,కోర్సు పూర్తైనా విద్యార్థుల సర్టిఫికెట్స్ ఇవ్వకుండా,డబ్బులు చెల్లిస్తేనే సర్టిఫికెట్స్ ఇస్తామని విద్యార్థులను వేధింపులకు గురి చేస్తున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆయా కోచింగ్ సెంటర్లలో చదివే విద్యార్థులు కొందరు ప్రభుత్వం ఇచ్చే ఉపకారవేతనాలకు దూరమవుతున్నారనీ,కొందరి విద్యార్థుల ఉపకార వేతనాలు అడ్మిషన్ ఇచ్చిన కళాశాలలే లాగేసుకుంటున్నాయనీ,తక్షణమే జిల్లా కలెక్టర్,ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి స్పందించి తప్పుడు పద్దతుల్లో నిర్వహిస్తున్న అకాడమీలపై,ఇంటర్మీడియట్ కళాశాలలపై తగు చర్యలు తీసుకోవాలని,విద్యార్థులకు తల్లిదండ్రులకు తగు న్యాయం చేయాలని,అధిక మొత్తంలో ఫీజుల వసూళ్ళు నియంత్రించాలని,కోచింగ్ సెంటర్లకు ప్రతీ యేటా జిల్లా కలెక్టర్ స్థాయిలో నిర్ణీత ఫీజు నిర్ణయించాలని భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ( డిఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ఐ సిహెచ్ రామ్ చరణ్,ఎర్ర దిలీప్,ఖమ్మం పట్టణ ఇన్ చార్జి హరిచందర్,పెరుమండ్లపల్లి సిద్ధార్థ,మన్నె రాజేష్,గోపి,రాము,వెంకీ,సాయి,కౌశిక్,సుజల్ తదితరులు పాల్గొన్నారు.

# 39 మందికి హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి

**అభినందించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**ఖమ్మం జిల్లా బ్యూరో/ఆగస్టు25(తరంగాలు) ఖమ్మం :**
పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.వివిధ పోలీస్ స్టేషన్లలో బాధ్యతలు నిర్వహించి నిరంతరంగా సేవలందించి హెడ్ కానిస్టేబుల్ గా ఉద్యోగన్నతి పొందిన కానిస్టేబుళ్లను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం పోలీస్ కమిషనర్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి,అభినందనలు తెలియజేశారు.ఖమ్మం జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న 39 మంది పోలీసు కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి కలిపిస్తూ..22 మంది మహబూబాబాద్ జిల్లా,13 మంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఒకరు ఖమ్మం జిల్లాకు,ముగ్గురు ఇతర విభాగలకు కేటాయించి బదిలీ చేశారు.

# క్రీడాకారులను సన్మానిస్తున్న హెడ్మాస్టర్ ఎండి పర్వాజ్, ఉపాధ్యాయ బృందం




**జఫర్గడ్ ప్రతినిధి, ఆగష్టు 25,(తరంగాలు):**
23 & 24 రోజులలో కొమరం భీం జిల్లా గోలేటి నందు రాష్ట్రస్థాయి సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ స్త్రీ పురుషుల విభాగంలో క్రీడలను నిర్వహించారు.ఇట్టి క్రీడలలో ఉమ్మడి వరంగల్ జిల్లా పురుషుల జట్టు ప్రథమ స్థానం లో నిలువగా మహిళా జట్టు ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు. కాగా కూనూరు పాఠశాల నుండి చెవనబోయిన పూజ శ్రీ సుతారి రిషిత లు వరంగల్ మహిళ జట్టుకు ప్రాతినిధ్యం వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ పర్వాజ్ సీనియర్ ఉపాధ్యాయులు రామమూర్తి ఫిజికల్ డైరెక్టర్ ఆకుల సాయికుమార్ మరియు ఉపాధ్యాయ బృందం క్రీడా విద్యార్థులను శాలువా బొకేతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు ఎండి పర్వాజ్ మాట్లాడుతూ నిరంతరం ప్రాక్టీస్ చేసినట్లయితే ఉన్నత శిఖరాలను అనుకున్న లక్ష్యం చేరుకుంటారని హితువు పలికారు భవిష్యత్తులో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఆడి పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకుని రావాలని విద్యార్థులను ఉద్దేశించి ఉద్బోధించారు. క్రీడాకారులకు ప్రభుత్వం నుండి కూడా మంచి ప్రోత్సాహం లభిస్తుందని ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందవచ్చునని క్రమశిక్షణ పట్టుదలతో కృషి చేస్తే ఏదైనా సాధ్యమేనని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన పూజ శ్రీ రిషితలను మరియు ఫిజికల్ డైరెక్టర్ సాయికుమార్ లను హెచ్ఎం పర్వాజ్ అభినందించారు. సాధ్యమేనని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన పూజ శ్రీ రిషితలను మరియు ఫిజికల్ డైరెక్టర్ సాయికుమార్ లను హెచ్ఎం పర్వాజ్ అభినందించారు.

# మున్సిపల్ క్వార్టర్స్ నోటీస్ లు వెనక్కి తీసుకోవాలి

**నివాసం వున్న వారికే మార్కెట్ రేట్ ప్రకారం ఇవ్వాలి,వై.విక్రమ్**
**సానుకూలంగా స్పందించిన కమిషనర్**






**ఖమ్మం జిల్లా బ్యూరో/ఆగస్టు25(తరంగాలు) ఖమ్మం :**
నగరం నడిబొడ్డున 43 వ డివిజన్ పరిధిలోని రేవతి సెంటర్ మున్సిపల్ క్వార్టర్స్ కు ఇచ్చిన నోటీసులు వెంటనే వెనక్కి తీసుకోవాలి అని,గత 40 సంవత్సరాలుగా వాటిని నమ్ముకుని అక్కడే నివాసం వున్న వారికి మార్కెట్ రేట్ ప్రకారం స్థానికులకే ఇవ్వాలని కోరుతూ సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం ముందు నిరసన తెలిపి మేయర్, కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ మాట్లాడుతూ గతంలో సిపిఎం పార్టీ నేత చిర్రవూరి లక్ష్మినర్సయ్య పరిపాలన పాలనా కాలంలో ఆనాడు ఖమ్మం టౌన్ లో మామిళ్ళగూడెం,బోనకల్లు రోడ్, త్రీ టౌన్ డాక్టర్ యలమంచిలి రాధాకృష్ణమూర్తి నివాసం వద్ద ఇలా పలు చోట్ల మున్సిపల్ అధికారులు, ఉద్యోగస్తులు,పారుశుద్ధం పని చేసే వారికి క్వార్టర్ లు కట్టించారు అని తెలిపారు.అందులో భాగంగా రేవతి సెంటర్ లో 140 క్వార్టర్స్ పారుశుద్ధం కార్మికుల కోసం కట్టించారు అని తెలిపారు.కాలక్రమంలో చాలా చోట్ల అక్కడే నివాసం వున్న ఉద్యోగస్తులకు స్థలం మార్కెట్ రేట్ ప్రకారం ఇచ్చారు అని తెలిపారు.ఇప్పుడు అకస్మాత్తుగా రేవతి సెంటర్ మున్సిపల్ క్వార్టర్స్ కు నోటీసు లు ఇవ్వడంతో రిటైర్మెంట్ ఉద్యోగస్తులు, ప్రస్తుత ఉద్యోగులు ఆందోళన కు గురయ్యారు అని పేర్కొన్నారు. 40 సంవత్సరాలుగా అక్కడే నివాసం వుండి క్వార్టర్స్ మరమత్తులు కోసం ప్రభుత్వం ఒక్క పైసా ఇవ్వకపోతే వాటినే రిపేర్ చేసుకుని జీవనం సాగిస్తున్నారు అని తెలిపారు. స్థానికులకే క్వార్టర్స్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ 2007 వ సంవత్సరంలో ఆనాడు సిపిఎం పార్టీ పరిపాలనా కాలంలో కూడా మాజీ మున్సిపల్ చైర్మన్ సమీనా అఫ్రోజ్ చోరవతో పాలకవర్గంలో తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపారు అని గుర్తు చేశారు కార్పొరేషన్ అధికారులు,మేయర్,పాలక పార్టీ నేతలు ఈ సమస్య పట్ల సానుకూలంగా స్పందించాలి అని కోరారు.ఇచ్చిన నోటీసులను వెనక్కి తీసుకోవాలి అని డిమాండ్ చేశారు.మార్కెట్ రేట్ ప్రకారం వాటిని నమ్ముకుని నివాసం వున్న వారికి ప్రభుత్వం ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ సమస్య ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి క్వార్టర్స్ బాధితులకు తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బుర్రి శోభారాణి,నాయకులు సి హెచ్.భద్రం, ఉపేంద్ర,రెడపంగి శ్రీనివాస్,నరసింహారావు,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా గందే రవి



**కల్వకుర్తి.ఆగస్ట్ 25 తరంగాలు ప్రతినిధి**
కల్వకుర్తి పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆదివారం దేవాలయ ట్రస్ట్ చైర్మన్ జూలూరు రమేష్ బాబు అధ్యక్షతన దసరా శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పెద్ద సంఖ్యలో పట్టణ ఆర్యవైశ్య సభ్యులు పాల్గొన్నారు.2025.2026 నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా గందే రవి, 20.26.27. నవరాత్రి ఉత్సవ కమిటీ గా కల్మిచర్ల గోపాల్ ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలతోపాటు, వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగాజరుపుకుందామనిపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు గంధం ప్రసాద్, పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు వాస శేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివాలయం శ్రీనివాస్, వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కల్వ మనోహర్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు బిచాని బాలకృష్ణ తో పాటు ఆర్యవైశ్య మహాసభ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రీయ బాల్ స్వస్థ్ కార్యక్రమం





**మహబూబాబాద్, ఆగస్ట్.25, తరంగాలు:**
సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవి రాథోడ్ మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్ వెన్షన్ (డైక్) సెంటర్ ను,అసంక్రమణ వ్యాధుల చికిత్స కేంద్రం లను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది భారతదేశంలోని “రాష్ట్రీయ బాల్ స్వస్థ్య కార్యక్రమ్” (ఆర్.బి.ఎస్.కె) కింద 0 నుండి 18 సంవత్సరాల వయస్సు గల పిల్లలలో ఆరోగ్య సమస్యలను గుర్తించడానికి, చికిత్స చేయడానికి ఏర్పాటు చేయబడిన కేంద్రం అని,ఈ కేంద్రం లో పిల్లలలో శారీరక, మానసిక మరియు అభివృద్ధి సంబంధిత సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించి, వాటికి తగిన చికిత్స అందించే లక్ష్యంతో పనిచేస్తాయని తెలిపారు. రాష్ట్రీయ బాల్ స్వస్థ్య కార్యక్రమము క్రింద క్షేత్ర స్థాయి లో పని చేసే సిబ్బంది వారు గుర్తించిన దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను జిల్లా డైక్ సెంటర్ కు రెఫర్ చేయాలని అన్నారు. అసంక్రమణ వ్యాధుల చికిత్స క్లినిక్‌లో మధుమేహం, రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు, క్యాన్సర్ వంటి అసక్రమణ వ్యాధులను త్వరితగతిన గుర్తించి సమగ్ర వైద్యం అందించేందుకు ఏర్పాట్లు చేయాలని అక్కడి సిబ్బందికి సూచించారు. వైద్య సిబ్బంది ప్రతి రోగి పట్ల శ్రద్ధ చూపుతూ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు .ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంచడం, ముందస్తు పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలను తగ్గించవచ్చని చెప్పారు. అనంతరం, వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచే దిశగా సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమం లో సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డాక్టర్ జగదీశ్వర్, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా ఆఫీసర్ కొప్పు ప్రసాద్, అసక్రమణ వ్యాధుల చికిత్స కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సతీష్, డైక్ మేనేజర్ విగ్నేష్, తదితరులు పాల్గొన్నారు.

# దాయాదుల పోరులో... పత్తిపంట ధ్వంసం

నష్టపోయిన కౌలు రైతు





రఘునాథపల్లి: ఆగస్టు 25,(తరంగాలు న్యూస్)
భూమి కౌలుకు తీసుకొని సాగు చేసుకుంటున్న రైతు పత్తిపంట దాయాదుల పోరులో ధ్వంసం అయింది. దీంతో వేల రూపాయలు పెట్టుబడులు పేట్టి సాగు చేసుకోగా పూత, ఖాతకు వచ్చిన పత్తిపంట దాయాదుల చేతిలో ధ్వంసం కావడంతో బాధిత కౌలు రైతు సుంచు సుధాకర్ బోరున విలపించారు.వివరాల ప్రకారం జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం కంచనపల్లి గ్రామంలో లోనే మనోహర్ తండ్రి మల్లాజి వద్దా సర్వేనెంబర్ 794ఎలో 1.05ఎకరం భూమిని అదే గ్రామానికి చెందిన సుంచు సుధాకర్ కౌలుకు తీసుకొని పత్తిపంట సాగు చె యడం జరిగిందని తెలిపారు. ఈనెల 23వ తేదీన లోనే మనోహర్ సోదరుడు అయిన లోనే సుధాకర్ కుటుంబ సభ్యులు వచ్చి తాను సాగు చెసిన పత్తిపంటను ధ్వంసం చేశారని అన్నారు.ఇట్టి విషయంపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని సుంచు సుధాకర్ తెలిపారు. ఈవిషయంపై స్థానిక ఎస్ఐ నరేష్ కుమార్ వివరణ కోరగా పంట సాగు చేసిన రైతు తోపాటు భూమి యజమానులు కూడా ఫిర్యాదులు చేశారని,ఇట్టి ఫిర్యాదులపై విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# తండ్రికి తలకొరివిపెట్టిన కూతురు

తాళ్ళపూసపల్లిలో తండ్రి అంతిమయాత్రలో ముగ్గురు కుమార్తెలు



**కేసముద్రం, మహబూబాబాద్., ప్రతినిధి ఆగస్టు.25,తరంగాలు:** అనారోగ్యంతో మృతిచెందిన తండ్రికి కుమార్తె తలకొరివి పెట్టిన ఘటన సోమవారం తాళ్ళపూసపల్లిలో జరిగింది.గ్రామానికి చెందిన తుళ్ళ ఐలయ్య (60) అనారోగ్యంతో మృతిచెందారు.ఆయనకు భార్య పూలమ్మ, ముగ్గురు కుమార్తెలు మహేశ్వరి,స్రవంతి, ప్రియాంక లు ఉన్నారు. ఆ ముగ్గరి కుమార్తెలకు పెళ్లిలు అయ్యాయి. కుమారుడు లేకపోవడంతో పెద్ద కుమార్తె మహేశ్వరి తండ్రికి తలకొరివి పెట్టి అంత్యక్రియలు నిర్వహించింది.

# మట్టి గణపతులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

జూలూరి రమేష్ బాబు





**కల్వకుర్తి.ఆగస్టు 25. తరంగాలు ప్రతినిధి.**
కల్వకుర్తి పట్టణ కేంద్రంలోనివాసవి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ మట్టి గణనాథులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అనే ఒక మంచి సందేశం తో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇందులోముఖ్యఅతిథులుగా జూలూరి రమేష్ బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 300 మట్టి గణపతి లను పంపిణీ చేయడం జరిగిందని.ఈ కార్యక్రమానికి తనతో పాటుగా వాసవి సేవా ట్రస్టు అధ్యక్షులు దాచేపల్లి మనోహర్. ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు గంధం కిరణ్. ప్రసాద్. కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు వాసా శేఖర్. గందె రవి. ఇరువంటి రమేష్. గుగ్గిళ్ళ శంకర్. శ్రీనివాసులు. శిధిరి శ్రీనివాసులు.సంబు ముత్యాలు. నీల కోటేశ్వర్. జూలూరి సాయిబాబు. గుబ్బ పరమేష్. పోలా ప్రవీణ్. మరియు వ్యవస్థాప సభ్యులు ఆర్యవైశ్య మిత్రులు తదితరులు పాల్గొనడం జరిగిందని అయినా అన్నారు.

# ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి





**మహబూబాబాద్.,ప్రతినిధి, ఆగస్టు. 25,తరంగాలు:** సోమవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ పట్టణంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజ్ (బాలికలు), మండల ప్రజా పరిషత్ పాఠశాల గుమ్ముడూరు లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వసతి గృహం పాఠశాల ఆవరణంలోని కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, తరగతి గదులు, టాయిలెట్స్, పరిసరాలను పరిశీలించి, విద్యార్థులతో స్వయంగా మాట్లాడారు.దవసతి గృహంలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు డైట్ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలని, భోజనం సిద్ధం చేస్తున్న సిబ్బంది తగిన జాగ్రత్తలు పాటిస్తూ ఉండాలని, వారికి షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, ఆరోగ్యం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, మానసిక, ఆరోగ్య స్థితిగతులను పరిశీలిస్తూ ఉండాలన్నారు .ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుతున్న పిల్లలకు ప్రతీ సబ్జెక్టు వారీగా అభ్యసన సామర్థ్యాలను గుర్తించాలన్నారు. డిజిటల్ క్లాసులు ఏఐ ద్వారా విద్యా బోధనలను అందించాలని సూచించారు. టైం టేబుల్ ప్రకారం తరగతులు నిర్వహించాలన్నారు. డైట్ మెనూ పక్కాగా అమలు చేయాలని, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పక్కాగా సమయపాలన పాటించాలని, పరిసరాలను ఎప్పటికప్పుడు శానిటేషన్ నిర్వహించాలని, తద్వారా ఎలాంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉంటుందని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతపై పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. విద్యతోపాటు క్రీడా అంశాలలో మెలుకువలునేర్పించాలన్నారు. స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని, అకాడమిక్ ప్రకారము స్టడీ అవర్స్ నిర్వహించాలన్నారు.ప్రభుత్వం హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్ లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని అన్నారు.జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన ప్రదేశాలలో వారి రోజువారి కార్యక్రమంలో భాగంగా వసతి గృహాలను విద్యాసంస్థలను సందర్శించాలన్నారు. కలెక్టర్ వెంట (ఇన్చార్జి) డిసిఓ జాక్లీన్,సంబంధిత ఉపాధ్యాయులు ఉన్నారు.

# ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో మెడికల్ క్యాంపు



**మహబూబాబాద్,ప్రతినిధి,ఆగస్టు. 25,తరంగాలు:**
మహబూబాబాద్ జిల్లాలో నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా ఆగస్టు 23 నుండి 31 వరకు ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణ ప్రాథమిక కేంద్రానికి సంబంధించిన గుమ్మనూరు ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్లో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది ఈ యొక్క క్యాంపులో 18 స్టూడెంట్స్ కి టాబ్లెట్స్ ఇవ్వడం జరిగింది వారికి పరిసరాల పరిశుభ్రత గురించి చెప్పటం జరిగింది ఈ కార్యక్రమంలో పిడిఎంఓ ఝాన్సీ ఎఫ్ జి విజయ్ కుమారి పి సుమలత టీ రజిత మరియు ఆశ వర్కర్ రమాదేవి పాల్గొన్నారు.

# రైల్ లో ఫోన్ దొంగల అరెస్ట్

రిమాండ్ కి పంపిన ఖమ్మం రైల్వే సిఐ ఎన్.అంజలి



**ఖమ్మం జిల్లా బ్యూరో/ఆగస్టు 25(తరంగాలు) ఖమ్మం :**
విజయవాడ వైపు వెళ్తున్న సింహపురి ఎక్స్‌ప్రెస్ లో ప్రయాణిస్తున్న ఒక ప్రయాణికురాలు ప్రియాంక ఆర్/ఓ హైదాబాద్ మణికొండ,వారి వద్ద నండి ఐ -ఫోన్ దొంగలించబడినదని రైల్వే పోలిస్టేషన్ -డోర్నకల్ లో కేసు నమోదు అయింది.ఆ కేసులో ఆ అమ్మాయి ఇద్దరు వ్యక్తులను అనుమానించారు.అందులో ఒక వ్యక్తి రాచకొండ పోలీస్ కానిస్టేబుల్ అని,తన బావమరిది మేకల నాగసాయి లను అనుమానించి కేసు పెట్టారు.వెంటనే ఖమ్మం రైల్వే సర్కిల్ లైన్ ఇన్స్పెక్టర్ ఎన్.అంజలి ఆధ్వర్యములో డోర్నకల్ సబ్ ఇన్స్పెక్టర్ జే.సురేష్ ఇద్దరు వ్యక్తులను అదుపులో కి తీసుకుని విచారించగ వారు నేరం చేసినట్లు ఒప్పుకున్నారని సీఐ ఎన్.అంజలి తెలిపారు.వారిని రిమాండ్ కి పంపినట్లు తెలియజేసారు.ఈ సందర్భంగా ఖమ్మం రైల్వే సిఐ ఎన్.అంజలి మాట్లాడుతూ నేరస్థులు జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు చేస్తున్నట్లు విచారణ లో చెప్పారని తెలిపారు.

# గణేష్ మండపానికి అనుమతి తప్పనిసరి

-ఐజ ఎస్సై శ్రీనివాసరావు



**25,తరంగాలు:జోగులాంబ గద్వాల జిల్లా**
జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలంలో మిలాద్- ఉన్- నబీ పండగ సందర్భంగా గణేష్ ఉత్సవాల మండపం ఏర్పాటు చేసుకునే ఉత్సవ కమిటీలు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని అయిజ మండలం ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు.ఈ సందర్భంగా ఐజ ఎస్సై మాట్లాడుతూ!గణేష్ ఉత్సవ మండపం ఏర్పాటుకు నిర్వాహకులు ఆన్లైన్లో దరఖాస్తు అనుమతి పొందాలన్నారు.
గణేష్ ఉత్సవాలలో భాగంగా నిమజ్జనంలో విద్యుత్, ఇతర ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. డీజే సౌండ్ సిస్టంతో ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దని స్వామివారి నిమజ్జనం భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. అత్యవసరాల్లో అయిజ మండలం ఎస్సై శ్రీనివాసరావు ఏదైనా సమాచారం కొరకు మొబైల్ నెంబర్ కు 87126 70289 ఫోన్ చేసి సహాయం పొందవచ్చునని నిర్వాహకులు మండపం ఆన్లైన్ పోర్టల్ లో సంబంధిత వివరాలు పూర్తిచేసి అనుమతి పొందాలని తెలిపారు.

# రైతులకు యూరియా కట్టలు పంపిణీ చేయాలి

-బిఆర్ఎస్ పార్టీ ధర్నా

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,25,తరంగాలు:**
రాష్ట్రంలో వ్యవసాయ సాగు రైతులకు యూరియా కొరత ఉన్నందున అశ్వాపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి మండల కార్యాలయంలో రైతు వేదిక వద్ద సోమవారం రోజున ధర్నా ఏర్పాటు చేశారు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ రైతులకు సరైన సమయంలో యూరియా పంపిణీ చేయకపోవడం ఇది కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో యూరియా కొరత రైతులకు ఏర్పడింది రైతులపై ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే వెంటనే రాష్ట్రంలో గాని అన్ని మండల కేంద్రాలకు వ్యవసాయ సాగు రైతులకు యూరియా కొరత లేకుండా ప్రభుత్వమే యూరియా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న మండల ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ మద్రి మల్లారెడ్డి మాజీ వైస్ ఎంపీపీ కంచగట్ల వీరభద్రం మండల సీనియర్ నాయకులు కందుల కృష్ణార్జునరావు సూది రెడ్డి గోపిరెడ్డి పాపారావు ఈదర సత్యనారాయణ నరసింహారావు వెన్న అశోక్ కుమార్ గద్దల రామకృష్ణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# స్థానిక ఎన్నికలకు బిజెపి శ్రేణులు సిద్ధం


బిజెపి నాయకులు సబిరెడ్డి వెంకటరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి పెద్దిరాజు

**వనపర్తి జిల్లా ,25(తరంగాలు) ఖమ్మం :**
ఈరోజు వనపర్తి మండలం చందాపూర్ గ్రామంలో రాబోయే స్థానిక ఎన్నికల దృష్ట్యా బిజెపి శ్రేణులను ఎన్నికలకు సన్నద్ధం చేయడంలో భాగంగా గ్రామ నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల గడువు ముగిసి రెండేళ్లు కావస్తున్నా కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్థానిక ఎన్నికలకు వెళ్లే దమ్ము ధైర్యం లేదని అమలుకు సాధ్యం కానీ 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేస్తామని ఎన్నికల్లో గెలిచారని గద్దెనెక్కాక అమలులో మాత్రం పూర్తిగా వైఫల్యం చెందారని తీవ్రంగా విమర్శించారు.ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించి ఎన్నికలకు వెళ్లాల్సిందేనని కమిటీల పేరుతో కాలయాపన చేసి మోసం చేస్తే బీసీ సమాజం కాంగ్రెస్ పార్టీని బొంద పెడుతుందని హెచ్చరించారు.జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు మాట్లాడుతూ స్థానిక సంస్థలకు పాలకవర్గాలు లేకపోవడంతో రెండేళ్లుగా కేంద్ర ప్రభుత్వ నిధులు ఆగిపోయి గ్రామాలు అస్తవ్యస్తంగా మారాయని గ్రామాల్లో పారిశుద్ధ కార్మికులకు జీతాలు ట్రాక్టర్లకు ఈఎంఐలు డీజీలు కు నిధులు లేక కార్యదర్శులు సతమతమవుతున్నారని రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన గడువులోగా నోటిఫికేషన్ వస్తే బిజెపి శ్రేణుల అన్ని స్థానాల్లో పోటీకి సిద్ధంగా ఉన్నాయని అందులో భాగంగానే చందాపూర్ గ్రామంలో వార్డు సభ్యులు సర్పంచి ఎంపీటీసీ పోటీకీ ఒక్కొక్క స్థానానికి రిజర్వేషన్ ప్రకారం స్త్రీలు పురుషులు కలిపి ఐదుగురు పేర్లు తీసుకోవడం జరిగిందని గ్రామ పార్టీ నాయకులు మోడీ గారి సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరిస్తూ అన్ని సామాజిక వర్గ వర్గాల నాయకులను సమన్వయం చేసుకొని వార్డు సభ్యులు సర్పంచ్ లేదా ఎంపీటీసీ గెలిచే వరకు గ్రామాలు విడిచి బయటకు వెళ్ళొద్దని సూచించారు.సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకట్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు మండల అధ్యక్షులు సంద వెంకటేష్ జిల్లా కౌన్సిల్ సభ్యులు పోలేమోని బాలరాజు ప్రధాన కార్యదర్శి చిన్న నరసింహ కార్యదర్శి సంపత్ గ్రామ నాయకులు రాఘవేందర్ రాజశేఖర్ రామకృష్ణ హరినాథ్ రెడ్డి ఎల్ల స్వామి బూత్ అధ్యక్షులు డాకేష్ సతీష్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బిజినెస్

# పసిడి ప్రియులకు బిగ్ రిలీఫ్..

బంగారం ధరలు కొనుగోలుదారులకు ఊరటనిచ్చాయి. ప్రపంచ మార్కెట్లలో బేరిష్ ట్రెండ్ మధ్య స్టాకిస్టులు అమ్మకాలు జరుపడంతో ధరలు స్వల్పంగా దిగివచ్చాయి. దేశ రాజధాని ఢిల్లీ నగరంలో 24 క్యారెట్ల బంగారంపై రూ.200 తగ్గి తులం ధర రూ.1,00,170కి చేరిందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. అలాగే, 22 క్యారెట్ల పసిడి ధర రూ.150 తగ్గి రూ.99,900కి తగ్గింది. అదే సమయంలో వెండి ధరలు కిలోకు రూ.1,15,000 వద్ద స్థిరంగా కొనసాగుతున్నాయి.ప్రపంచ మార్కెట్లలో న్యూయార్క్‌లో బంగారం 0.26 శాతం తగ్గి ఔన్సుకు 3,363.45కి డాలర్లకు చేరింది. వడ్డీ రేట్ల తగ్గింపు అంచనాలు పెరగడంతో సానుకూల ధోరణిని కలిగి ఉంటుందని భావిస్తున్నారని మిరే అసెట్ షేర్‌ఖాన్ కమోడిటీస్ అండ్ కరెన్సీ హెడ్ ప్రవీణ్ సింగ్ పేర్కొన్నారు. స్పాట్ సిల్వర్ కూడా 0.17 శాతం తగ్గి



ఔన్సుకు 38.78 డాలర్లకు చేరింది. మెహతా ఈక్విటీస్ కమోడిటీస్ వైస్ ప్రెసిడెంట్ రాహుల్ కలాంత్రి మాట్లాడుతూ.. గత వారం జాక్సన్ హోల్ సింపోజియంలో యూఎస్ ఫెడరల్ రిజర్వ్ చైర్మన్ జెరోమ్ పావెల్ వ్యాఖ్యలతో బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి. డిసెంబర్ తర్వాత సెంట్రల్ బ్యాంక్ త్వరలో తొలిసారి వడ్డీ రేట్లను తగ్గించవచ్చని పావెల్ పేర్కొన్నారు. రాబోయే యూఎస్ ఫెడరల్ రిజర్వ్ FOMC సమావేశం సెప్టెంబర్ 16-17 తేదీల్లో జరుగనున్నది. అయితే, నిరంతర ద్రవ్యోల్బణ ఆందోళనలు, మందగించిన ఆర్థిక కార్యకలాపాలు దూకుడు వడ్డీ రేటు కోతలకు దారితీయకపోవచ్చని కలాంత్రి పేర్కొన్నారు. దాంతో బంగారం లాభాలను అడ్డుకునే అవకాశం ఉందన్నారు. పెట్టుబడిదారులు రెండవ త్రైమాసికానికి సంబంధించిన ప్రైమరీ యూఎస్ జీడీపీ డేటాను పెట్టుబడిదారులు నిశితంగా పరిశీలిస్తారని ఆగ్‌మాంట్ పరిశోధన విభాగాధిపతి రెనిషా పేర్కొన్నారు. ఈ డేటా గురువారం విడుదల కానున్నది. ఇది ఫెడరల్ రిజర్వ్ ద్రవ్య విధాన వైఖరి, బులియన్ సెంటిమెంట్ గురించి అంచనాలు తెలిసే అవకాశం ఉంటుంది. ఇదిలా ఉండగా.. హైదరాబాద్‌లో బంగారం ధరల విషయానికి వస్తే.. 24 క్యారెట్ల బంగారం రూ.1,01,510 ఉండగా.. 22 క్యారెట్ల పసిడి రూ.93,050గా ఉన్నది. కిలో వెండి రూ.1.31లక్షల ధర పలుకుతున్నది.

## ఐటీ స్టాక్స్‌లో కొనుగోళ్లు.. లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..



భారత స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించనుందనే అంచనాలున్నాయి. ఐటీ స్టాక్స్‌లో భారీ కొనుగోళ్లు జరిగాయి. దాంతో మార్కెట్లు వారంలో తొలిరోజు లాభపడ్డాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,501.06 వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 81,364.86 పాయింట్ల కనిష్టాన్ని చేరిన సెన్సెక్స్.. అత్యధికంగా 81,799.06 పాయింట్ల గరిష్టానికి పెరిగింది. చివరకు 329.05 పాయింట్లు పెరిగి.. 81,635.91 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 97.65 పాయింట్లు పెరిగి 24,967.75 వద్ద ముగిసింది. ఇన్ఫోసిస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, హెచ్‌సీఎల్ టెక్, టెక్ మహీంద్రా, టాటా మోటార్స్, సన్ ఫార్మా, మారుతి, టైటాన్ లాభపడ్డాయి.భారత్ ఎలక్ట్రానిక్స్, ఆసియన్ పెయింట్స్, భారతి ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్ నష్టపోయాయి. బీఎస్‌ఈ మిడ్, స్మాల్ క్యాప్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. రంగాల వారీగా చూస్తే.. ఐటీ ఇండెక్స్ 2.3శాతం పెరిగింది. రియాలిటీ ఇండెక్స్ 0.7శాతం వృద్ధిని నమోదు చేసింది. మెటల్ ఇండెక్స్ 0.6శాతం పెరిగాయి. ఆసియా మార్కెట్లలో, దక్షిణ కొరియా కోస్పి, జపాన్ నిక్కీ 225 ఇండెక్స్, షాంఘై ఎస్‌ఎస్‌ఈ కాంపోజిట్ ఇండెక్స్, హాంకాంగ్ హాంగ్ సెంగ్ సానుకూల లాభాల్లో ముగిశాయి. యూరోపియన్ మార్కెట్లు నష్టాలతో ట్రేడవుతున్నాయి. శుక్రవారం యూఎస్ మార్కెట్లు బాగా పెరిగాయి. సెప్టెంబర్‌లో ఫెడ్ వడ్డీ రేటు తగ్గింపు, యూఎస్‌లో వడ్డీ రేటు తగ్గుతుందనే అంచనాలు దేశీయ మార్కెట్లో ఆశావాదం నెలకొందని జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్ పరిశోధనా అధిపతి వినోద్ నాయర్ పేర్కొన్నారు.

# గుడ్‌న్యూస్ చెప్పిన ఫ్లిప్‌కార్ట్..

### పండుగ సీజన్‌లో కొత్తగా 2 లక్షలకుపైగా తాత్కాలిక ఉద్యోగాలు


ఈ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ శుభవార్త చెప్పింది. రానున్న పండుగ సీజన్ ను దృష్టిలో ఉంచుకొని పెద్ద ఎత్తున ఉద్యోగ నియామకాలు చేపడుతున్నట్లు ప్రకటించింది. తన వార్షిక మెగా సేల్ 'ది బిగ్ బిలియన్ డేస్' కోసం దేశవ్యాప్తంగా కొత్తగా 2 లక్షలకు పైగా తాత్కాలిక ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు ప్రకటించింది.పండుగల సీజన్ వస్తోంది. ఆగస్టు 27న వినాయక చవితి, సెప్టెంబరు 22 నుంచి నవరాత్రులు ప్రారంభం కానున్నాయి. ఆ తర్వాత దసరా, దీపావళి ఇలా వరుస పండుగలు ఉన్నాయి. ఏటా పండుగల సీజన్‌లో ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్‌ను ప్రకటిస్తుందన్న విషయం




తెలిసిందే. పండుగ సీజన్‌లో తక్కువ ధరకే పలు వస్తువులను సేల్‌కు పెడుతుంది. దీంతో ఆ సమయంలో పెద్ద ఎత్తున ఆర్డర్లు వస్తుంటాయి. వాటిని కస్టమర్లకు సకాలంలో డెలివరీ చేసేందుకు మానవ వనరులు అవసరం ఏర్పడుతుంది. అందుకోసం ఏటా పండుగల సీజన్‌లో ఉద్యోగాలను భర్తీ చేస్తుంటుంది. ఈ ఏడాది కూడా దేశవ్యాప్తంగా దాదాపు 28 రాష్ట్రాల్లో ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు సోమవారం ప్రకటించింది. 2.2 లక్షల సీజనల్ ఉద్యోగఅవకాశాలు కల్పించనున్నట్లు వెల్లడించింది. ముఖ్యంగా టైర్-2, టైర్-3 నగరాల్లోని యువతకు ఉపాధి కల్పించడంపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు పేర్కొంది. కంపెనీ ప్రకారం.. ఈ నియామకాలు ప్రధానంగా సప్లైచైన్, లాజిస్టిక్స్, లాస్ట్-మైల్ డెలివరీ వంటి విభాగాల్లో ఉండనున్నాయి. మొత్తం నియామకాల్లో 15 శాతం మంది మొదటిసారి ఉద్యోగంలో చేరుతున్న వారే. ప్యాకర్స్, పికర్స్, సార్టర్స్, డెలివరీ ఎగ్జిక్యూటివ్‌ల కోసం నియామకాలు జరగనున్నాయి. గతేడాదితో పోలిస్తే మహిళలు, వికలాంగులు (పీడబ్ల్యూడీ), ఎల్జీబీటీక్యూఐఏ వర్గాల వారికి అధికంగా అవకాశాలు కల్పిస్తున్నట్లు సంస్థ తన ప్రకటనలో వివరించింది.

# హాల్ ఆఫ్ ఫేమ్'లో మాజీ సారథి.. సిడ్నీలో నిలువెత్తు విగ్రహం..!

ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ బెలిండా క్లార్క్ కు అరుదైన గౌరవం లభించింది. ఆ దేశంలో మహిళా క్రికెట్ అభివృద్ధికి, ప్రచారానికి విశేషమైన కృషి చేసిన క్లార్క్‌కు 'హాల్ ఆఫ్ ఫేమ్'లో చోటు దక్కింది. ఆమెకు లెజెండ్ హోదాను ప్రదానం చేసిన ఆసీస్ బోర్డు.. సిడ్నీ క్రికెట్ మైదానంలో క్లార్క్ నిలువెత్తు విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. ఈ ఘనత సాధించిన ఆరో ఆసీస్ క్రికెటర్ బెలిండా. ఆమె కంటే ముందు డొనాల్డ్ బ్రాడ్‌మన్, కీత్ మిల్లర్, రిచీ బెనౌడ్, డెన్నిస్ లిల్లీ, షేన్ వార్నర్ హాల్ ఆఫ్ ఫేమ్‌లో స్థానం సంపాదించారు. అయితే.. తొలి మహిళా క్రికెటర్ మాత్రం బెలిండానే కావడం విశేషం.ఆస్ట్రేలియా హాల్ ఆఫ్ ఫేమ్‌లో చోటు దక్కడం చాలా గొప్ప గౌరవం. నాకు లెజెండ్ స్టేటస్ రావడాన్ని నమ్మలేకపోతున్నా. దేశానికి సేవ చేసిన దిగ్గజ ఆటగాళ్ల సరసన నా పేరు ఉండడంతో సంతోషం ఉంది. ఒకింత గర్వంగా అనిపిస్తోంది. మరోవైపు కృతజ్ఞతాభావం కూడా మనసులో నిండింది. నేను



సమిష్టితత్వం కలగలసిన ఆటతో పేరు సాధించాను. జట్టులోని సభ్యుల సహకారం, పోరాటపటిమ లేకుండా మనం ఏదీ సాధించలేం. నాకు ఈ ఘనత దక్కడంలో తమ పాత్ర ఉందని కోచ్‌లు, సహాయక సిబ్బంది, క్రికెట్ ఆస్ట్రేలియా అధికారులు సంతోషిస్తారు' అని బెలిండా క్లార్క్ తెలిపింది.సారథిగా ఆసీస్ మహిళా టీమ్‌ను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లింది బెలిండా. ఆమె నేతృత్వంలో 101 వన్డేల్లో ఏకంగా 83 మ్యాచుల్లో గెలిచింది కంగారూ టీమ్. బ్యాటర్‌గా గొప్ప ఇన్నింగ్స్‌లు ఆడిన ఆమె వన్డేల్లో 47.49 సగటు, టెస్టుల్లో 45.95 సగటుతో అత్యధిక సగటుతో రాణించింది. అంతేకాదు డబుల్ సెంచరీ బాదిన తొలి మహిళా క్రికెటర్ కూడా ఆమెనే. 1997 వరల్డ్ కప్‌లో బెర్ముడాపై 229 పరుగులతో అజేయంగా నిలిచింది బెలిండా.బెలిండా మా దేశంలో మహిళా క్రికెట్‌కు ఆమె చుక్కాని. తను అద్భుతమైన బ్యాటర్. అప్పటి వరకూ సంప్రదాయ క్రికెట్ ఆడుతున్న మా జట్టుకు దూకుడు నేర్పింది. బౌలర్లపై విరుచుకుపడడం ఎలానో చూపించింది బెలిండా. ప్లేయర్‌గా, కెప్టెన్‌గా తన ముద్ర వేసింది. ఆమె నాయకత్వ పటిమ.. యువతరంపై ఆమె చూపిన ప్రభావం చిరస్థాయిగా నిలిచిపోతాయి' అని బెలిండాను హాల్ ఆఫ్ ఫేమ్‌కు ఎంపిక చేసిన కమిటీ అధ్యక్షులు బ్రుసే మెక్‌అవనే వెల్లడించారు.

# టీమిండియా స్పాన్సర్‌షిప్ నుంచి తప్పుకున్న డ్రీమ్11.

### ధ్రువీకరించిన బీసీసీఐ..!

టీమిండియా స్పాన్సర్‌షిప్ నుంచి డ్రీమ్11 తప్పుకుంది. బీసీసీఐతో జరిగిన రూ.358కోట్ల ఒప్పందం నుంచి గడువుకు ముందు అర్ధాంతరంగా డ్రీమ్11 రద్దు చేసుకుంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు 2025ని ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఒప్పందం నుంచి వైదొలగాలని ఫాంటసీ స్పోర్ట్స్ కంపెనీ నిర్ణయించుకుంది. బీసీసీఐతో ఒప్పందాన్ని రద్దు చేసుకున్న విషయాన్ని బీసీసీఐ ధ్రువీకరించింది. బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా మాట్లాడుతూ.. ఆన్‌లైన్ గేమింగ్ ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ బిల్ 2025 ఆమోదం నేపథ్యంలో ఒప్పందం ముగిసిందన్నారు. భవిష్యత్‌లో ఆ సంస్థతో బీసీసీఐకి ఒప్పందం ఉండదన్నారు. ఇదిలా ఉండగా.. ఇటీవల డ్రీమ్ 11 ప్రతినిధులు బీసీసీఐ కార్యాలయానికి చేరుకొని టీమిండియా ప్రధాన స్పాన్సర్‌గా ఇకపై కొనసాగలేమని సీఈవో హేమంగ్ అమీన్ అధికారికంగా బీసీసీఐకి వెల్లడించారు.ఒప్పందం రద్దయిన నేపథ్యంలో రాబోయే ఆసియా కప్‌లో భారత




జట్టు డ్రీమ్ 11 లోగో లేకుండానే మైదానంలోకి దిగబోతున్నది. బీసీసీఐ త్వరలోనే కొత్త స్పాన్సర్ కోసం టెండర్ జారీ చేసే అవకాశం ఉంది. బైజు స్థానంలో 2023లో బీసీసీఐ స్పాన్సర్ హక్కులను డ్రీమ్ 11 సొంతం చేసుకుంది. ఈ స్పాన్సర్ ఒప్పందం విలువను రూ..358 కోట్లుగా నిర్ణయించారు. కానీ, ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో కంపెనీ ఒప్పందం నుంచి వైదొలిగింది. ఈ నిర్ణయం భారతదేశంలో క్రికెట్ నియంత్రణ మండలిపై మాత్రమే కాకుండా క్రీడా ప్రపంచంపై ప్రభావం కనిపించనున్నది. ఐపీఎల్ ఫ్రాంచైజీలకు స్పాన్సర్‌గా ఉంది. డ్రీమ్ 11కు పలువురు క్రికెటర్లు బ్రాండ్ అంబాసిడర్లుగా ఉన్నారు. ఇందులో మహేంద్ర సింగ్ ధోని, రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యా, రిషబ్ పంత్, జస్‌ప్రీత్ బుమ్రా వంటి అగ్ర క్రికెటర్లు ఈ జాబితాలో ఉన్నారు. 2020లో భారత్-చైనా మధ్య ఉద్రిక్తతల సమయంలో వీవో ఐపీఎల్ టైటిల్ స్పాన్సర్‌షిప్‌ను వదులుకున్న సమయంలో డ్రీమ్11 కొంతకాలం టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరించింది. తాజాగా డ్రీమ్11 అకస్మాత్తుగా స్పాన్సర్‌షిప్ నుంచి తప్పుకోవడం బీసీసీఐకి ఇబ్బందికరంగా మారింది. కొత్త స్పాన్సర్‌ను వెతికిపట్టుకోవడం సవాల్‌గా మారింది. అయితే, దాని ప్రభావం ప్రపంచవ్యాప్తంగా అనేక లీగ్‌లు, ఆటగాళ్లపై కనిపించనున్నది. ఆసియా కప్ ఈ ఏడాది సెప్టెంబర్ రెండోవారం చివరలో మొదలుకానున్నది. దాంతో బీసీసీఐకి స్పాన్సర్స్‌ను తక్కువ సమయంలో వెతకాల్సి ఉంది. ప్రస్తుతానికి ఆటగాళ్ల జెర్సీలపై లోగో కనిపించదు. ఇది బ్రాండ్ విలువ, ఆదాయం రెండింటిని ప్రభావితం చేయనున్నది. 2020లో వివో వైదొలిగిన తర్వాత డ్రీమ్-11 ఐపీఎల్ టైటిల్ స్పాన్సర్‌షిప్‌గా వ్యవహరించిన సమయంలో ఇదే పరిస్థితి నెలకొంది. డ్రీమ్ 11 ఈ కంపెనీ అనేక ఐపీఎల్ ఫ్రాంచైజీలకు, అనేక మంది స్టార్ ఆటగాళ్లకు స్పాన్సర్‌గా ఉంది. కరేబియన్ ప్రీమియర్ లీగ్ భాగస్వామి.

## స్పోర్ట్స్

## వీడ్కోలుపై యూటర్న్.. వరల్డ్ కప్ క్యాంప్‌లో మాజీ కెప్టెన్..!




అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలకడం.. ఆ తర్వాత కొద్ది రోజులకే యూటర్న్ తీసుకుంటున్నారు కొందరు. దేశం కోసమని.. తొందరపడి రిటైర్మెంట్ ఇచ్చామని కారణాలు చెబుతూ మళ్లీ మైదానంలోకి దిగుతున్నారు. తాజాగా దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్ డేన్‌వాన్ నీకెర్క్ సైతం వీడ్కోలు నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. ఈమధ్యే దేశవాళీ క్రికెట్‌తో పునరాగమనం చేసిన 32 ఏళ్లున్న నీకెర్క్ వరల్డ్ కప్ సన్నాహక క్యాంప్‌లో చోటు దక్కించుకుందీ ఆల్‌రౌండర్.రెండేళ్ల క్రితం నీకెర్క్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికింది. టీ20 వరల్డ్ కప్ స్క్వాడ్‌లో చోటు లభించలేదనే కోపంతో ఆటకు అల్విదా చెప్పేసిందామె. అయితే.. ఫిట్‌నెస్ నిరూపించుకోలేకనే ఆమె ఎంపికవ్వలేదు. ఈ విషయాన్ని అంగీకరించిన నీకెర్క్ ఇప్పుడు వన్డే వరల్డ్ కప్ సమీపిస్తున్న వేళ యూటర్న్ తీసుకొంది. 'వీడ్కోలు వెనక్కి తీసుకున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. వస్తూ వస్తూనే వరల్డ్ కప్ సన్నద్ధత శిబిరంలో చోటు దక్కించుకోవడం థ్రిల్లింగ్‌గా అనిపిస్తోంది. దేశానికి ప్రాతినిధ్యం వహించడాన్ని ఎంతగా మిస్ అయ్యానో నాకు కాలం గుర్తు చేసింది. అవకాశం రావాలేగానీ మరోసారి దక్షిణాఫ్రికా జెర్సీతో చెలరేగి ఆడేందుకు సిద్ధంగా ఉన్నాను' అని నీకెర్క్ ఇన్‌స్టాగ్రామ్‌లో తెలిపింది.ఇప్పటివరకూ ఈమె సఫారీ టీమ్ తరఫున194 మ్యాచులు ఆడింది. 107 వన్డేలు, 86 టీ20లు, ఒక టెస్టు మ్యాచ్ ఆడిన ఈ ఆల్‌రౌండర్ మూడు ఫార్మట్లలో కలిసి 204 వికెట్లు పడగొట్టింది. నీకెర్క్ సారథ్యంలో 50 వన్డేలు, 30 టీ20లు ఆడిన దక్షిణాఫ్రికా 29 వన్డేల్లో, 15 పొట్టి క్రికెట్ మ్యాచుల్లో గెలుపొందింది. వరల్డ్ కప్‌ను దృష్టిలో ఉంచుకొని సెలెక్టర్లు ఎంపిక చేసిన 20 మంది బృందంలో నీకెర్క్ ఒకరు. ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 1వ తేదీవరకూ డర్బన్ వేదికగా జరుగబోయే ఈ సన్నాహక శిబిరంలో ఆమె పాల్గొననుంది. ఈ క్యాంప్ తర్వాత పాకిస్థాన్‌తో మూడు వన్డేల సిరీస్ ఆడనుంది దక్షిణాఫ్రికా. దాంతో, ఫామ్ చాటుకొని.. ఫిటెనెస్ నిరూపించుకొని సెలెక్టర్ల దృష్టిలో పడాలనుకుంటుంది మాజీ కెప్టెన్. ఒకవేళ పాక్ పర్యటనకు ఎంపికైతే.. వరల్డ్ కప్ స్క్వాడ్‌లోనూ నీకెర్క్ ఉండే అవకాశముంది.

MOVIES TIME

మంగళవారం 26 ఆగస్టు 2025

తరంగాలు
Tharangalu Daily News Paper

# గ్లామర్‌తో చంపకే పిల్లా..

## జీన్స్‌లో అదిరిపోయే లుక్‌లో అనన్య నాగళ్ల!





తెలుగు బ్యూటీ అనన్య నాగళ్ల పేరు తెలియని వారు ఎవరు ఉండరు. ఈ అమ్మడు మల్లేశం సినిమాతో తెలుగు వెండితెరపైకి ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ ద్వారా ఈ అమ్మడు తన కంటూ ఓ గుర్తింపు సంపాదించుకుంది. దీంతో ఏకంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమాలోనే ఛాన్స్ కొట్టేసింది.పవన్ కళ్యాణ్ వకీల్ సాబ్ మూవీలో ఈ బ్యూటీ కీలక పాత్రలో నటించింది. ఈ మూవీలో అనన్య నటనకు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు. దీంతో ఈ చిన్నదానికి వరసగా సినిమాలు క్యూ కట్టాయి. దీంతో పలు సినిమాల్లో కీలక పాత్రల్లో నటిస్తూ మెప్పిస్తుంది.ఇక ఓ వైపు సినిమాలు మరో వైపు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ ఈ చిన్నది చాలా బిజీ బిజీగా గడిపేస్తుంటుంది. అంతే కాకుండా ఈ ముద్దుగుమ్మ ఈ మధ్య వరస ఫొటో షూట్‌తో కుర్రకారు మది దోచేస్తుంది. వరసగా ఫొటో షూట్స్ చేస్తూ తన అంద చందాలతో అందరినీ మాయ చేస్తుంది.తాజాగా ఈ బ్యూటీ తన ఇన్ స్టాలో అదిరిపోయే లుక్‌లో ఉన్న ఫొటోస్ షేర్ చేసింది. జీన్స్‌లో చాలా సింపుల్‌గా కనిపిస్తూ తన గ్లామర్‌తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది.బ్లాక్ టాప్, బ్లూ జీన్స్‌లో అదిరిపోయే స్టిల్స్‌తో, చెట్ల మధ్య కూర్చొని స్టైలిష్ ఫోజులతో కుర్రకారుకు చెమటలు పట్టిస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధిచిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతుండటంతో, గ్లామర్‌తో అలా చంపకే పిల్లా అంటూ కామెంట్స్ చేస్తున్నారు ఈ బ్యూటీ అభిమానులు.

## కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్

# క్రేజ్ మామూలుగా లేదుగా..!

ప్రస్తుతం కన్నడ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఎక్కువగా వినిపిస్తున్న పేరు రుక్మిణి వసంత్.బెంగుళూరులో జన్మించిన ఈ యంగ్ స్టార్ హీరోయిన్ సింపుల్ లుక్తోనే అభిమానుల హృదయాలను దోచుకుంది.యూత్లో క్రేజీ హీరోయిన్గా నిలిచింది. ఈ క్రేజ్కి తగ్గట్టేగానే అవకాశాలు క్యూ కడుతున్నాయి.ప్రస్తుతం, ఆమె చేతిలో మూడు కన్నడ సినిమాలు ఉన్నాయి. ఇందులో కీలక ప్రాజెక్టు కాంతార-ఛాప్టర్ 1 ఒకటి.ఈ సినిమాలో రుక్మిణి 'కనకవతి' పాత్రలో కనిపించనుంది. అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా విడుదలవనున్న ఈ చిత్రం మీద భారీ అంచనాలున్నాయి.ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చిన కాంతార మూవీ బాక్సాఫీస్ వద్ద భారీగా కలెక్షన్లు రాబట్టింది.రుక్మిణి పోషించిన 'కనకవతి' పాత్ర ఎంతో ప్రభావవంతంగా ఉంటుందని, ప్రేక్షకుల మనసుల్లో నిలిచిపోతుందని టాక్.ఈ విజయంతో రుక్మిణి కెరీర్ కొత్త మలుపులు తిరుగబోతోంది. తెలుగు, తమిళ, హిందీ భాషలలో అవకాశాలు దక్కించుకునే అవకాశం ఉందంటున్నారు.ఇక, ఈ నేపథ్యంలో రుక్మిణి.. తమిళ ఇండస్ట్రీలోనూ వరుస అవకాశాలు వస్తున్నాయి.ఆమె నటించిన 'మదరాసి' సినిమా సెప్టెంబర్ 5న విడుదల కానుంది. ఇది రుక్మిణి నటించిన రెండవ తమిళ చిత్రం.ప్రముఖ దర్శకుడు మురుగదాస్ దర్శకత్వంలో, శివకార్తికేయన్ సరసన నటిస్తున్న ఈ చిత్రం మీద భారీ అంచనాలున్నాయి.రుక్మిణి వసంత్ ఈ రెండు భారీ చిత్రాలు ఒక నెల తేడాతో విడుదల కావడంతో.. ఒకే సమయంలో రెండు మార్కెట్ పెంచుకునేందుకు రెడీ అయ్యింది.ఈ రెండు సినిమాలు హిట్ అయితే, ఆమెకు మరిన్ని అవకాశాలు, డిమాండ్ అంతకన్నా ఎక్కువగా వస్తాయని సినీ విశ్లేషకులు, ఫ్యాన్స్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.అలాగే, ఇక రుక్మిణి తెలుగు మూవీలో నటించనున్నది.జూనియర్ ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఓ మూవీ తెరకెక్కనుండగా.. ఇందులోనూ హీరోయిన్గా ఎంపికైంది.త్వరలోనే ఈ మూవీ సెట్స్‌పైకి వెళ్లనున్నదిప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వస్తున్న మూవీ హిట్ అయితే ఈ అమ్మడు తెలుగులోనూ వరుస ఆఫర్లు దక్కించుకునే అవకాశాలున్నాయి.



# నా దేశానికి చెందిన ఏ సంస్కృతైనా నాదే

జాన్వీకపూర్ లేటెస్ట్ రొమాంటిక్ కామెడీ మూవీ 'పరమ్ సుందరి' చిత్రం ఈ నెల 29న విడుదల కానుంది. ప్రచారంలో భాగంగా విడుదల చేసిన ఈ సినిమా ట్రైలర్‌పై నెట్టింట ట్రోల్స్ వచ్చాయి. ఉత్తరాది అమ్మాయి అయిన జాన్వీని మలయాళీగా చూపించడంపై పలువురు కేరళ నెటిజన్లు అసంతృప్తి వెలిబుచ్చారు. కేరళ నేపథ్య చిత్రంలో నటించేందుకు కేరళ హీరోయిన్లు లేరా? జాన్వీనే దొరికిందా? అంటూ ప్రశ్నలు సంధించారు. ఈ విషయంపై ఈ సినిమా ప్రమోషన్స్‌లో జాన్వీ మాట్లాడారు. 'అవును నేను ఉత్తరాది అమ్మాయినే.మలయాళీని కాను. ఆమాటకొస్తే మా అమ్మ శ్రీదేవి కూడా మలయాళీ కాదు. కానీ కేరళ సంస్కృతిపై నాకు అపారమైన గౌరవం ఉంది. ముఖ్యంగా మలయాళ చిత్రాలకు నేను అభిమానిని. 'పరమ్‌సుందరి' సినిమాలో నేను తమిళం అమ్మాయిగా కూడా కనిపిస్తా. అయినా నేను ఇండియన్‌ని. నా దేశానికి చెందిన ఏ సంస్కృతి అయినా నాదే.' అంటూ చెప్పుకొచ్చారు జాన్వీ కపూర్.

# పవన్ కళ్యాణ్ చేతిపై జపనీస్ టాటూ.. దాని అర్థం ఏంటో తెలుసా?




ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా రాజకీయ బాధ్యతలు నిర్వర్తిస్తున్న పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, మరోవైపు తన సినిమాల పనుల్లోనూ జోరుగా ముందుకెళ్తున్నారు. ప్రస్తుతం ఆయన నటిస్తున్న భారీ యాక్షన్ డ్రామా 'ఓజీ' (ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్) పై అభిమానుల్లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇక ఈ సినిమాకు సంబంధించి ఇటీవల విడుదలైన రెండో పాట పోస్టర్ ఇప్పుడు ఆసక్తికరమైన చర్చకు దారితీసింది.దర్శకుడు సుజీత్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్‌కు జోడీగా ప్రియాంక మోహన్ నటిస్తున్నారు. తాజాగా విడుదలైన పోస్టర్‌లో, దీపాల వెలుతురు మధ్య రొమాంటిక్ మూడ్‌లో కనిపించిన ఈ జంట ప్రేక్షకుల మన్ననలు అందుకుంది. అయితే ఈ పోస్టర్‌లో అందరి దృష్టిని ఆకర్షించిన అంశం మాత్రం పవన్ కళ్యాణ్ చేతిపై కనిపించిన జపనీస్ టాటూ.సోషల్ మీడియాలో ఈ టాటూ పెద్ద చర్చనీయాంశంగా మారింది. అభిమానులు దాని అర్థం గూగుల్‌లో వెతుకుతూ అన్వేషణ మొదలుపెట్టారు. అందులో భాగంగా ఆ మూడు జపనీస్ అక్షరాలు వీటిని సూచిస్తున్నాయనే ప్రచారం జరుగుతోంది: మొదటి అక్షరం – వాగ్దానం, రెండో అక్షరం – బలం, మూడో అక్షరం– నిప్పు. ఈ మూడు పదాలు కలిపి పవన్ కళ్యాణ్ 'ఓజీ'లో పోషిస్తున్న పాత్ర యొక్క లోతు, లక్ష్యం, మరియు ఉత్సాహాన్ని ప్రతిబింబిస్తున్నాయని అభిమానులు భావిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, మొదటి పాట సినిమాపై భారీ హైప్‌ను సృష్టించగా, ఈ టాటూ మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇటీవల విడుదలైన OG చిత్రం మొదటి పాట Fire Stor ఎంత సెన్సేషన్ క్రియేట్ చేసిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. OG థీమ్ సాంగ్ గా సాగిన పాట లిరిక్స్, థమన్ అందించిన క్యాచీ ట్యూన్ మ్యూజిక్ లవర్స్ ను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇక ప్రస్తుతం మేకర్స్ 2వ పాటను విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ క్రమంలో పాట వినాయక చవితి సందర్భంగా విడుదల కానుంది. ఈ చిత్రంలో విలన్ గా ఇమ్రాన్ హష్మీ నటిస్తున్నారు. సీనియర్ నటి శ్రియా రెడ్డి కీలక పాత్ర పోషిస్తోంది. డీవీవీ దానయ్య నిర్మించిన ఈ చిత్రాన్ని థమన్ ఎస్ సంగీతం అందిస్తుండటం విశేషం. ఇక సెప్టెంబర్ 25, 2025న వరల్డ్ వైడ్ గా ప్రేక్షకుల ముందుకు రానుంది. మరోవైపు పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్ ను పూర్తి చేసుకుంటున్నారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**